

హైదరాబాద్‌లో ఊరేగిన అంజన్న 2వ

APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com



శివాజీ చరిత్ర ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి 2వ

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | ఆదివారం | 13-04-2025 | సంపుటి : 15 | సంచిక : 256 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేష్



## బిఆర్ఎస్ సభకు అనుమతి ఎందుకివ్వరు

- పార్టీ పరంగా మాకు అత్యంత కీలకమైన సభ ఇది
- ప్రభుత్వం తీరుపై మండిపడ్డ బిఆర్ఎస్ నేత కెటిఆర్

హైదరాబాద్- నీలగిరివార్త :
2025 సంవత్సరం బీఆర్ఎస్ పార్టీకి కీలకమని పేర్కొన్న వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హన్మకొండ సమీపంలోని ఎల్కతుర్తిలో నిర్వహించనున్న రజతోత్సవ సభకు ఇప్పటివరకు పోలీసులు అనుమతులు ఇవ్వలేదని ఆరోపించారు. మార్చి 28న అనుమతికి దరఖాస్తు చేసినప్పటికీ ఇంకా ప్రతిస్పందన లేదని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆత్మగౌరవానికి ప్రతీకగా బీఆర్ఎస్ పార్టీ నిలిచిందని, రాష్ట్రం రూపుదిద్దుకునే దశలో పుట్టిన ఈ పార్టీ ఇప్పటికి అరవై లక్షల సభ్యులను కలిగి ఉందన్నారు. రజతోత్సవం ప్రభుత్వానికి విరుద్ధంగా నిర్వహించే సభ కాదు, ఇది మేం ప్రతి సంవత్సరం జరుపుకునే వార్షికోత్సవ సభ మాత్రమేనని స్పష్టం చేశారు. బస్సుల కోసం ఇప్పటికే ...10 కోట్లను చెల్లించామని, ఈ సభ అనంతరం ఏడాది పాటు రజతోత్సవ కార్యక్రమాలు కొనసాగుతాయని చెప్పారు. కంచె గచ్చిబౌలి భూముల

మిగతా 2వ పేజీలో...

# రాష్ట్రపతి భవన్‌కు సుప్రీం డెడ్‌లైన్!

- 3 నెలల్లోగా రాష్ట్రాల బిల్లులు ఆమోదించాల్సిందే
- మంత్రి మండలి నిర్ణయాలు గవర్నర్ గౌరవించాలి
- తమిళ సర్కారు వర్సెస్ గవర్నర్ కేసులో సుప్రీం తీర్పు
- 10 బిల్లులపై తమిళనాడు ప్రభుత్వం గెజిట్ విడుదల



న్యూఢిల్లీ- నీలగిరివార్త :
రాష్ట గవర్నర్లు పంపే బిల్లులపై రాష్ట్రపతికి నిర్దిష్ట టైమ్‌లైన్ విధిస్తూ సుప్రీంకోర్టు సంచలన తీర్పునిచ్చింది. గవర్నర్లు పంపే బిల్లులపై రాష్ట్రపతి 3 నెలల్లోగా నిర్ణయం తీసుకోవాల్సిందేనని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. తమిళనాడుకు అసెంబ్లీ ఆమోదించిన 10 బిల్లులను రాష్ట్ర గవర్నర్ ఆర్ఎన్ రవి ఆపి ఉంచడంపై నాలుగు రోజుల క్రితం సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇది రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంటూ ఆ బిల్లులకు క్లియరెన్స్ ఇచ్చింది. ఏదైనా బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం నిలిపి ఉంచాల్సి వస్తే గవర్నర్ తీసుకోవాల్సిన అత్యధిక గడువు నెల రోజులు మాత్రమేనని తీర్పు ఇచ్చింది. 415 పేజీలతో కూడిన పూర్తి తీర్పును శుక్రవారం రాత్రి 10.54 గంటలకు సుప్రీంకోర్టు వెబ్‌సైట్‌లో ఉంచారు. కాగా, గవర్నర్లు పంపే బిల్లుపై రాష్ట్రపతి మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోవా



లని జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ ఆర్ మహదేవన్‌లో కూడిన ధర్మాసం తాజాగా తీర్పునిచ్చింది. ఏదైనా జాప్యం జరిగితే రాష్ట్రపతి భవన్ అందుకు కారణాలను రాష్ట్రాలకు వివరించాలని, నిర్దేశిత గడువులోగా రాష్ట్రపతి నుంచి స్పందన లేకుండా రాష్ట్ర ప్రభుత్వాలు మాండమస్ రిట్ పిటిషన్ దాఖలు చేయవచ్చని సుప్రీంకోర్టు సూచించింది. రాజ్యాంగంలోని 200వ అధికారణ ప్రకారం మంత్రిమండలి సలహా సూచనల మేరకు గవర్నర్లు తప్పనిసరిగా వ్యవహరించాల్సి ఉంటుందని, రెండోసారి సమర్పించిన బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం రిజర్వ్ చేసే అధికారం గవర్నర్లకు లేదని మార్చి 8న ఇచ్చిన తీర్పులో సుప్రీం ధర్మాసనం తెలిపింది. నిర్దిష గడువులోగా గవర్నర్ చర్య తీసుకోకుంటే గవర్నర్ చర్య జ్యుడిషియల్ స్క్రూటినీని ఎదుర్కోవలిసి వస్తుందని హెచ్చరించింది. కాగా, గవర్నర్ తొక్కిపెట్టిన 10 బిల్లులకు సుప్రీంకోర్టు గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో తమిళనాడు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పది చట్టాలను నోటిఫై చేసింది. ఇందుకు

మిగతా 2వ పేజీలో...




## సోనియా, రాహుల్ గాంధీ ఆస్తులు జప్తు

- నేషనల్ హెరాల్డ్ కేసులో ఈడీ నోటీసులు
- గతంలోనే ఈ ఆస్తులను ఈడీ తాత్కాలికంగా జప్తు
- ఇప్పుడు వాటిని పూర్తిగా స్వాధీనం చేసుకునేందుకు సిద్ధం

ప్రత్యేకప్రతినిధి - నీలగిరివార్త:
నేషనల్ హెరాల్డ్ కేసులో ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్(ఈడీ) దూకుడు పెంచింది ఈ కేసులో మనీలాండరింగ్ ఆరోపణలు ఎదుర్కొంటున్న అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (ఏజేఎల్)కు చెందిన రూ.700 కోట్ల విలువైన ఆస్తులను జప్తు చేసేందుకు చర్యలు ప్రారంభించింది. నేషనల్ హెరాల్డ్‌ను ప్రచురించే ఏజేఎల్ సంస్థను యంగ్ ఇండియన్ ప్రైవేట్ లిమిటెడ్ కొనుగోలు చేసింది. ఇందులో సోనియా గాంధీ, రాహుల్ గాంధీలకు 38 శాతం చొప్పున వాటా ఉంది. తాజాగా ఢిల్లీ, ముంబై, లక్నో నగరాల్లో ఉన్న ఏజేఎల్ ఆస్తులను ఈడీ గుర్తించింది. వాటిని స్వాధీనం చేసుకునేందుకు ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్ (పీఎంఎల్ఏ) కింద చర్యలు చేపట్టింది. జప్తు చేయనున్న ఆస్తుల్లో ఢిల్లీలోని హెరాల్డ్ హౌస్ కూడా ఉంది. గతంలోనే ఈ ఆస్తులను ఈడీ తాత్కాలికంగా జప్తు చేసింది. అయితే, ఇప్పుడు వాటిని పూర్తిగా స్వాధీనం చేసుకునేందుకు సిద్ధమైంది. యంగ్ ఇండియన్ సంస్థ ఏజేఎల్ ఆస్తులను

మిగతా 2వ పేజీలో...



## 'జమిలి'తో దేశానికి మేలు

- ఎన్నికల ఖర్చు భారీగా తగ్గించుకోవచ్చు
- గతంలో ఒకే దఫాలో ఎన్నికలు జరిగాయి
- కేవలం రాజకీయ కోణంతోనే జమిలిపై వ్యతిరేకత
- రాజకీయాల్లో భాషను జాగ్రత్తగా వాడాలి
- తిరుపతిలో ఒకేదేశం-ఒకే ఎన్నిక సదస్సులో వెంకయ్య

తిరుపతి- నీలగిరివార్త :
జమిలి ఎన్నికల వల్ల ప్రాంతీయ పార్టీలకు ఇబ్బంది అనేది అపోహ అని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. ఒకప్పుడు ఎన్నికలన్నీ కలిసే జరిగాయన్న విషయం మరచి మాట్లాడుతున్నారని అన్నారు. కలసి ఎన్నికలు జరగడం దేశానికి మంచిదన్నారు. తిరుపతిలో 'ఒకే దేశం- ఒకే ఎన్నిక' అంశంపై

మిగతా 2వ పేజీలో...

## మీనాక్షి మేడమ్ మాకొద్దు!

- టీకాంగ్రెస్ ఇన్చార్జికి బిగ్ షాక్
- తొలగించాలని హైకమాండ్‌కు సీనియర్లు కంప్లైంట్
- హెచ్‌సీయు అంశంలో ఆమెపై సీనియర్లకు కోపం



ప్రత్యేక ప్రతినిధి- నీలగిరివార్త :
తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్ కుసీనియర్ నేతలు బిగ్ షాక్ ఇచ్చారు. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్ఛార్జిగా మీనాక్షి నటరాజనను తొలగించాలని హైకమాండ్ కు కాంగ్రెస్ సీనియర్ నేతలు కంప్లైంట్ ఇచ్చారు. హెచ్ సీయు అంశంపై మీనాక్షి వ్యవహరించిన తీరు పార్టీ, ప్రభుత్వానికి ఇబ్బందిగా మారిందని ఫిర్యాదు చేశారు. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్ఛార్జిగా మీనాక్షి నటరాజన్ ను తొలగించాలని హైకమాండ్ కు కాంగ్రెస్ సీనియర్ నేతలు కంప్లైంట్ ఇచ్చారు. హెచ్ సీయు అంశంపై మీనాక్షి వ్యవహరించిన తీరు పార్టీ, ప్రభుత్వానికి ఇబ్బందిగా మారిందని ఫిర్యాదు చేశారు. దీంతో ఇప్పుడు మీనాక్షి నటరాజన్ ను ఇన్ఛార్జిగా కొనసాగిస్తారా? లేక తప్పిస్తారా? అన్న అంశం తెలంగాణ పాలిటిక్స్ లో ఆసక్తికరంగా మారింది. హెచ్ సీయు భూముల విషయంలో మీనాక్షి నటరాజన్ ఏకంగా సెక్రటేరియట్లోని భట్టి విక్రమార్క ఛాంబర్ లో సమీక్ష నిర్వహించిన అంశంపై విమర్శలు వచ్చాయి. అనంతరం

మిగతా 2వ పేజీలో...

## కాంగ్రెస్ పాలనతో ప్రజల జీవనంలో మార్పు

- ప్రజలకు చేయూతను ఇచ్చేలా పథకాల అమలు
- ట్వీట్ చేసిన సిఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్- నీలగిరివార్త :
తెలంగాణలో పాలన మారిన కొద్ది నెలల లోపే, సామాన్య ప్రజల జీవనశైలిలో స్పష్టమైన మార్పు కనిపిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ట్వీట్ ద్వారా ప్రకటించారు. దేశంలో అత్యధిక ద్రవ్యోల్బణం ఉన్న రాష్ట్రంగా ఉన్న తెలంగాణ, ఇప్పుడు అత్యల్ప ద్రవ్యోల్బణం కలిగిన రాష్ట్రంగా మారడం ప్రజల ప్రభుత్వ విజయానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వ పాలనలో ప్రజలు తీవ్రంగా ద్రవ్యోల్బణ భారం ఎదుర్కొనాల్సి వచ్చిందని, ముఖ్యంగా నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకిన సందర్భాలు తరచూ చూశామని గుర్తు చేశారు. అయితే ప్రస్తుతం కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత, సాధారణ ప్రజానీకాన్ని కేంద్రీకరించి అమలు చేస్తున్న విధానాలు తక్షణ ఉపశమనం కలిగించాయన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్న పలు కీలక కార్యక్రమాలు ఇప్పటికే అమల్లో ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో

మిగతా 2వ పేజీలో...



### అప్పుల ఊబిలో ప్రభుత్వం

- సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని

ప్రత్యేకప్రతినిధి - నీలగిరివార్త :
తెలంగాణ రాష్ట్రం పూర్తిగా అప్పుల ఊబిలో కూరుకుపోయిందని సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. రాష్ట్రం అప్పుల నుంచి కోలుకోవాలంటే కేంద్ర సాయం

మిగతా 2లో...



### గ్రూప్ పరీక్షలపై అసత్య ఆరోపణలు

- బిఆర్ఎస్ నేత రాకేశ్ రెడ్డికి పరువు నష్టం నోటీసులు

హైదరాబాద్- నీలగిరివార్త :
బీఆర్ఎస్ నేత ఏనుగుల రాకేష్ రెడ్డికి టీజీపీఎస్సీ పరువునష్టం దావా నోటీసులు జారీ చేసింది. గ్రూప్ 1 ఫలితాల

మిగతా 2లో...

## 400 ఎకరాలు కాపాడాం

- కంచె గచ్చిబౌలి భూములపై దుష్ప్రచారం
- విపక్ష పార్టీల తీరుపై మండిపడ్డ మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్ - నీలగిరివార్త :
ప్రైవేటుపరం కాబోతున్న 400 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం కాపాడిందని తెలంగాణ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. భూములపై కోర్టులో కొట్లాడి వాటిని దక్కించుకున్న ఘనత ఈ ప్రభుత్వానిదని అన్నారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై ఆయన గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు. ఈ భూములు ప్రభుత్వానివేనని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందన్నారు. సర్వోన్నత న్యాయస్థానం స్పష్టంగా చెప్పినప్పటికీ కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఏఐ వీడియోలు సృష్టించి తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సామాజిక మాధ్యమాల్లో ఫేక్ వీడియోలు వైరల్ చేసి దుష్ప్రచారం చేశారు. హెచ్‌సీయూ భూములు, పరిసరాల్లో ఏనుగులు ఉన్నాయా? విద్యార్థులను ప్రభావితం చేసి ప్రభుత్వ పనులను అడ్డుకోవాలని చూస్తున్నారు. హైదరాబాద్‌కు పెట్టుబడులు, ఉద్యోగాలు రావొద్దని కుట్ర చేస్తున్నారు. సెబీ నిబంధనలకు అనుగుణంగానే బాండ్ల జారీ ప్రక్రియ ఉంటుంది. ఐసీఐసీఐ నుంచి మేం ఎలాంటి లోన్లు తీసుకోలేదు. కంచ

మిగతా 2వ పేజీలో...



## వనజీవి పద్మశ్రీ రామయ్య ఇకలేరు

- గుండెపోటుతో మృతి
- కోటి మొక్కలు నాటి రికార్డు సృష్టించిన ప్రకృతి ప్రేమికుడు
- వనజీవి రామయ్య మృతికి పలువురు సంతాపం
- దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఇరు రాష్ట్రాల సిఎంలు

ఖమ్మం- నీలగిరివార్త :
మొక్కలే శ్వాసగా, మొక్కలే జీవితంగా, మొక్కలే ప్రాణంగా బతికిన ప్రముఖ సామాజిక కార్యకర్త, పద్మశ్రీ వనజీవి రామయ్య కన్నుమూశారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న రామయ్య శనివారం ఉదయం గుండెపోటు రావడంతో మృతి చెందారు. కుటుంబ సభ్యులు ఆయనను ఖమ్మం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. చికిత్సపొందుతూ తుదిశ్వాస విడిచారు. రామయ్య స్వస్థలం ఖమ్మం రూరల్ మండలం రెడ్డిపల్లి గ్రామం. జీవితమంతా మొక్కలు నాటి పెంచారు. కోటికిపైగా మొక్కలు నాటి సరికొత్త చరిత్ర సృష్టించారు. వృక్షో రక్షతి రక్షితః అంటూ నిత్యం ప్రచారంచేసిన ఆయన రోడ్ల పక్కన, పాఠశాలలు, దవాఖానలు, దేవాలయాల్లో మొక్కలు నాటారు. రామయ్య సేవలకుగాను 2017లో కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీతో సత్కరించింది. రామయ్యకు

మిగతా 2వ పేజీలో...






### నల్లగొండలో వ్యక్తి దారుణ హత్య

నల్లగొండలో గురువారం రాత్రి దారు ణ హత్య జరిగింది. టూ టౌన్ పోలీస్ స్టేషన్ పక్కనే గుర్తు తెలియని దుండగులు వేటకొడవళ్లతో నరికి చంపారు.

-2లో...

## విజయశాంతి దంపతులకు బెదిరింపులు

- చంద్రకిరణ్‌పై ఫిర్యాదుతో పోలీస్ కేసు నమోదు

హైదరాబాద్- నీలగిరివార్త :
కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతి దంపతులకు బెదిరింపులు వచ్చాయి. ఈ ఘటనపై బంజారాహిల్స్ పోలీసుస్టేషన్‌లో విజయశాంతి భర్త శ్రీనివాస ప్రసాద్ ఫిర్యాదు చేశారు. 4 ఏళ్ల క్రితం చంద్రకిరణ్‌రెడ్డి తమను సంప్రదించి, సోషల్ మీడియాలో కంటె-ట్ క్రియేటర్‌గా తనను తాను పరిచయం చేసుకున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. విజయశాంతి వద్ద సోషల్‌మీడియా హ్యాండ్లర్‌గా అవకాశం ఇవ్వాలని కోరినట్లు వివరించారు. చంద్రకిరణ్‌రెడ్డి మాతో కలిసి పనిచేస్తూ తన సొంత వ్యాపారాన్ని బలపరుచుకున్నారు. స్వలాభం కోసం మా పేరును వాడుకున్నారు. అతని పనితీరు నచ్చకపోవడంతో చంద్రకిరణ్ సేవలను వినియోగించుకోలేదు. మేం భాజపాలో ఉన్నప్పుడు అతడితో పరిచయం ఏర్పడింది. ఆ పార్టీలో ఎదిగేందుకు చంద్రకిరణ్ మమ్మల్ని వాడుకున్నారు. భాజపాలో నుంచి బయటకు వచ్చాక

మిగతా 2వ పేజీలో...



## వడగళ్ల వానలకు భారీగా దెబ్బతిన్న పంటలు

- సిద్దిపేట జిల్లాలోనే 10 వేల ఎకరాల్లో నష్టం
- పంటపొలాలను పరిశీలించిన ఎమ్మెల్యే హరీష్ రావు
- రైతులను ఆదుకోవాలని ప్రభుత్వానికి డిమాండ్

సిద్దిపేట- నీలగిరివార్త :
రాష్ట్రవ్యాప్తంగా పంట నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ అందించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు డిమాండ్ చేశారు. వడగండ్ల వానకు పంట నష్టపోయిన రైతకు కూడా ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలన్నారు. ఒక్క సిద్దిపేట జిల్లాలోనే 10 వేల ఎకరాల్లో పంట నష్టం జరిగిందన్నారు. గత ఎండాకాలం జిల్లాలో 1350 ఎకరాల్లో వడగళ్ల వానకు పంట నష్టం జరిగిందని, ఇప్పటివరకు ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించలేదన్నారు. సిద్దిపేట నియోజకవర్గంలోని నంగునూర్ మండలం రాజ్‌గోపాల్‌పేట గ్రామంలో ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల నష్టపోయిన పంట పొలాలను పరిశీలించారు. రైతులను

మిగతా 2వ పేజీలో...



నీలగిరి వార్త
ఆదివారం
13- 04- 2025

## శివాజీ చరిత్ర ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి

**కేంద్రహోంమంత్రి అమిత్ షా**



**ముంబై- నీలగిరివార్త :** ఛత్రపతి శివాజీ మహారాజ్ గురించి ప్రతీ భారతీయుడికి బోధించాలని, ప్రతీ తల్లి తన బిడ్డకు చెప్పాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. ప్రతీ భారతీయుడికి మాతృభూమికి సేవ చేయడం, సుపరిపాలనలో ఆదర్శవంతమైన మరాఠా సామ్రాజ్య స్థాపకుడి గురించి చెప్పాలని కోరారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతి సందర్భంగా శనివారం జరిగిన ఓ కార్యక్రమంలో కేంద్ర మంత్రి షా మాట్లాడుతూ.. శివాజీ మహారాజ్‌ని మహారాష్ట్రకే పరిమితం చేయవద్దని, ఆయన నుంచి దేశం, ప్రపంచం ప్రేరణ పొందుతుందని చెప్పారు. రాజమాత జిజియా బాయి యువ శివాజీ మనసులో మంచి విలువలను నింపారని, స్వరాజ్యం, స్వధర్మం, భాషను పునరుద్ధరించడానికి ఆమె ప్రేరణనిచ్చిందని అమిత్ షా అన్నారు. చిన్నతనంలోనే మొత్తం దేశాన్ని ఏకం చేసి విముక్తి చేయాలనే ఆలోచనను ఆమె శివాజీకి ఇచ్చిందని, జిజౌ మా సాహెబ్ కూడా హిందవి స్వరాజ్యాన్ని స్థాపించడానికి శివాజీ మహారాజ్‌కి ప్రేరణగా నిలిచిందని చెప్పారు. భారతదేశంలో ప్రతీ బిడ్డ కూడా ఛత్రపతి చరిత్రను తెలుసుకోవాలని, వారికి తెలియజేయడం మనందరి బాధ్యత అని చెప్పారు.

## హైదరాబాద్‌లో ఊరేగిన అంజన్న

**హనమత్ జయంతి సందర్భంగా ర్యాలీ**

**హైదరాబాద్- నీలగిరివార్త :** గౌలిగూడలోని శ్రీరామ మందిరం నుంచి హనుమాన్ శోభాయాత్ర శనివారం ఉత్సాహభరితంగా ప్రారంభమైంది. హనుమత్ జయంతిని పురస్కరించుకుని గౌలిగూడ నుంచి కోఠి, నారాయణగూడ బైపాస్ మీదుగా సికింద్రాబాద్‌లోని తాడ్‌బండ్ హనుమాన్ ఆలయం వరకు ఈ ర్యాలీ సాగింది. యాత్రలో పాల్గొనేందుకు భక్తులు భారీగా తరలివచ్చి పాల్గొన్నారు. 12 కిలోమీటర్ల యాత్రకు భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాలు, డ్రోన్లతో అడుగడుగునా నిఘా ఏర్పాటు చేశారు. హైదరాబాద్ నగర సీపీ సీవీ ఆనంద్ గౌలిగూడలోని శ్రీరామ మందిరానికి చేరుకుని భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షించారు. అలాగే కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం నుంచి వీర హనుమాన్ శోభాయాత్ర ప్రారంభమైంది. సైదాబాద్, మాదన్నపేట మీదుగా ఈ యాత్ర కొనసాగుతుంది. ఇదిలా ఉండగా.. హనుమాన్ జయంతి సందర్భంగా పంజాబ్ కింగ్స్ ఓనర్ ప్రీతి జింటా తాడ్‌బండ్ వీరాంజనేయస్వామిని దర్శించుకున్నారు.

## వడగళ్ల వానలకు భారీగా దెబ్బతిన్న పంటలు

మొదటిపేజీ తరువాయి..

అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం మాట్లా డుతూ.. వడగండ్ల వానతో రైతులు తీవ్రమైన ఆందోళనలో ఉన్నారన్నారు. రాగుల బాలయ్య అనే రైతు, ఆయన సతీమణి బాలమ్మలకు మూడెకరాల పొలం ఉందని, రెండు లక్షల పైనున్న రుణాన్ని అప్పు తెచ్చి కట్టామని ఇంకా రుణమాఫీ కాలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. రుణమాఫీ కాలేదని, రైతుబంధు పడలేదనే బాధలో ఉన్నాని చెప్పారు. అసెంబ్లీలో ఈ ప్రభుత్వం చాలా గొప్పగా చెప్పింది. పంట నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీతో పాటు వచ్చే వానకాలానికి విత్తనాలు ఉచితంగా ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం. కౌలు రైతుల గురించి ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదు. కౌలు రైతుకు రైతుబంధు ఇస్తామన్న ప్రభుత్వం ఇప్పుడు ఎందుకు మాట్లాడటం లేదు. ఇటు- రైతు బంధు రాక ఇన్పుట్ సబ్సిడీ రాక కౌలు రైతులు ఇబ్బంది పడుతున్నారు. తక్షణమే వడగండ్ల వానకు పంట నష్టపోయిన కౌలు రైతులకు కూడా ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

## అప్పుల ఊబిలో ప్రభుత్వం

మొదటిపేజీ తరువాయి..

అవసరం అని అన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల ఊబి నుంచి బయట పడేలా చేయాడానికి బీఆర్ఎస్ పార్టీ సలహాలు సూచనలు ఇవ్వాలన్నారు. అలాగే వక్ఫ్ బోర్డు కోసం చట్టం చేయాల్సిన అవసరం లేదని అన్నారు. బీజేపీ ప్రభుత్వ ఓ మతాన్ని రెచ్చగొట్టి రాజకీయం చేస్తోందని మండిపడ్డారు. కంచ గచ్చిబౌలి భూమి వ్యవహారంలో ఉన్న ఆ బీజేపీ ఎంపీ ఎవరో కేటీఆర్ బయట పెట్టాలని డిమాండ్ చేశారు. అలాగే తమకు బీఆర్ఎస్ పార్టీ తో కలిసి పని చేసే ఆలోచన లేదని, కాంగ్రెస్ తోనే ఫ్రెండ్లీ పాలసీ కొనసాగిస్తామని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చెప్పారు.

## విజయశాంతి దంపతులకు బెదిరింపులు

మొదటిపేజీ తరువాయి..

అతడి నుంచి మెసేజ్ వచ్చింది. పెండింగ్‌లో ఉన్న నగదు చెల్లింపులు చేయగలరా అని అందులో ఉంది. ఈక్రమంలో మావద్ద బకాయిలు ఏమీ లేవని సమాధానమిచ్చాం. అయితే ఏప్రిల్ 6న చంద్రకిరణ్‌రెడ్డి బెదిరింపు సందేశం పంపాడు. బకాయిలు తీర్చకుంటే మీరు శత్రువులు అవుతారని మెసేజ్ చేశాడు. ఆమోదయోగ్యం కాని రీతిలో సందేశాలు ఉన్నాయి. చంద్రకిరణ్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని శ్రీనివాస ప్రసాద్ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈమేరకు వివిధ సెక్షన్ల కింద ఆయనపై కేసు నమోదు చేశారు. మీ ఇద్దరినీ చంపేస్తా - రోడ్డుకీడుస్తా అని కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతి దంపతులను బెదిరిస్తున్న వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులకు విజయశాంతి దంపతులు ఇచ్చిన ఫిర్యాదుతో ఈ విషయం వెలుగుచూసింది. అయితే చంద్రశేఖర్ పనితీరు నచ్చకపోవడం, సరైన ఫలితాలు రాకపోవడంతో శ్రీనివాస ప్రసాద్ అతడిని ఆఫీసు నుంచి పంపించేశారు. కొన్నాళ్లు సైలెంట్‌గా ఉన్న చంద్రశేఖర్.. ఇటీవల శ్రీనివాస్ ప్రసాద్‌కు మెసేజ్ చేశాడు. డబ్బులు ఎప్పుడిస్తారంటూ నిలదీశాడు. కాంట్రాక్ట్ కుదుర్చుకోకుండానే డబ్బులు ఎలా ఇస్తామని ఆయన అడగ్గా అసభ్యంగా దూషించాడు. ఏదైనా ఉంటే ఆఫీసుకి వచ్చిన మాట్లాడాలని ఆయన చెప్పగా తాను రానని చెప్పాడు. మరోవైపు ... తనకు డబ్బులు ఇవ్వాలంటూ విజయశాంతి భర్తకు చంద్రశేఖర్ మెసేజ్‌లు, మెయిల్స్ పంపుతూ వేధించసాగాడు. వాటికి శ్రీనివాస్ స్పందించకపోవడంతో.. చివరికి డబ్బులు ఇవ్వకపోతే నిన్ను, నీ భార్య విజయశాంతిని రోడ్డు మీదికి ఈడుస్తా.. ఇద్దరినీ చంపేస్తానంటూ చంద్రశేఖర్ బెదిరింపులకు దిగాడు. దీంతో విసిగిపోయిన విజయశాంతి దంపతులు బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదు మేరకు పోలీసులు చంద్రశేఖర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## గ్రూప్ పరీక్షలపై అసత్య ఆరోపణలు

మొదటిపేజీ తరువాయి..

విషయంలో తమపై తప్పుడు ఆరోపణలు చేశారని ఈ మేరకు నోటీసులు ఇచ్చింది. వారం రోజుల్లో సమాధానం ఇచ్చి క్షమాపణలు చెప్పాలని టీ-జీపీఎస్సీ డిమాండ్ చేసింది. వారం రోజుల్లో సమాధానం చెప్పకపోతే పరువునష్టం కేసులు, ఇతర క్రిమినల్ కేసులు బుక్ చేస్తామని హెచ్చరించింది. తదుపరి టీ-జీపీఎస్సీపై రాకేష్ రెడ్డి ఎటువంటి ఆరోపణలు చేయొద్దని, సోషల్ మీడియాలో పోస్టులు పెట్టద్దని ఆంక్షలు విధించింది. గ్రూప్ 1 మెయిన్స్‌లోని అన్ని పేపర్లను రీ వాల్యుయేషన్ చేయాలని, వాల్యుయేషన్‌లో జరిగిన తప్పిదాలను ప్రభుత్వం సరిద్దాలని రాకేష్ రెడ్డి ఇటీవల మీడియా సమావేశంలో డిమాండ్ చేశారు. గ్రూప్ 1లో తెలుగు మీడియం అభ్యర్థులకు తీరని అన్యాయం జరిగిందన్నారు. గ్రూప్ -1 మెయిన్స్ రాసిన వారిలో 40 శాతం తెలుగు మీడియం అభ్యర్థులు ఉన్నారని.. కానీ వారిలో ఒక్కరు కూడా టాప్ ర్యాంకులో రాలేదని తెలిపారు. ఈ మెయిన్స్ పరీక్షలను 45 కేంద్రాల్లో నిర్వహిస్తే కేవలం రెండు కేంద్రాల్లోనే 72 మంది ఎలా ట్యాప్ ర్యాంక్‌లో నిలిచారో టీ-జీపీఎస్సీ చెప్పాలన్నారు. టీ-జీపీఎస్సీ ద్వారా తెలుగు మీడియంను చిన్న చూపు చూస్తున్నారని విమర్శించారు. 18, 19వ కేంద్రాల్లో అవకతవలకు జరిగాయనే అనుమానం ఉందన్నారు. ఏపీపీఎస్సీలో 6 వేల పేపర్లను దిద్దేందుకు 40 రోజుల సమయం తీసుకుంటే.. ఇప్పుడు 20 వేల పేపర్లను అతి తక్కువ సమయంలో ఎలా దిద్దారని ప్రశ్నించారు. గ్రూప్ పరీక్షల నిర్వహణే తప్పుల తడక అంటూ రాకేష్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు. అయితే ఈ వ్యాఖ్యలపై టీ-జీపీఎస్సీ సీరియస్ అయ్యింది.

# ఎన్కౌంటర్ × ఎన్కౌంటర్

- మన బిడ్డలను మనమే చంపుకుంటున్నము!
- ఖనిజ సంపద దోపిడీకేనా?
- ఆగయవుతున్న ఆదివాసులు
- చర్చలు కార్య రూపం దాల్చేనా?



“విప్లవమంటే విందు భోజనమో, వ్యాస రచనో, చిత్రం గీయడమో, అల్లిక కుట్టుపనో కాదు... విప్లవం నాజూకుగా.. తీరికగా ... పెద్దమనిషి తరహాగా... వినయంగా... దయగా... మర్యాదగా... విగ్రహంగా... ఔదార్యంగా ... వుండదు. విప్లవమంటే తిరుగుబాటు... ఒక వర్గం ఇంకొక వర్గాన్ని కూలదోసే ప్రతిఘటన చర్య ...”

**- మావో**




రాష్ట్రంలో కానీ దేశం లో కానీ ఎన్కౌంటర్ అంటే నమ్మే పరిస్థితి సాదారణ ప్రజలు సైతం నమ్మే పరిస్థితి లేదు. రెండు పక్షాలు ఎదురు పడి చేసుకునే దాడి ,కానీ కాల్పులు కానీ ఎన్కౌంటర్ అంటారు.కానీ నేడు ఎన్ కౌంటర్ అంటే అర్థం మారి పోయింది.పట్టుకొని కాల్చి చంపారు అని సామాన్యులు సైతం అంగీకరించే పరిస్థితి వచ్చింది. ఈ పరిణామం ప్రపంచం లోనే అతి పెద్ద ప్రజాస్వామిక దేశం అని గొప్పలు చెప్పుకునే మనకు సరికాదు.భారత రాజ్యాంగం ప్రజాస్వామిక స్ఫూర్తికి ఇది విరుద్ధం.చంపే వారు చస్తున్నా వారు ఇరు పక్షాల వారు ఈ భూమి పుత్రులు. మరీ ఈ దేశ చట్టాలు ,న్యాయ వ్యవస్థ ,నాలుగు స్తంభాలు ఏమైనట్లు. నేడు దేశంలో వింత పరిస్థితి కొనసాగుతున్నది. పాలకులు ఆగుమన్నప్పుడల్లా ఎన్కౌంటర్ లు ఆగుతాయి.స్టార్ట్ అన్నప్పుడు కొనసాగుతున్నాయి. జనవరి 2026 నాటికి మావోయిస్టు రహిత దేశంగా మారుస్తామని ఆరేషన్ కాగార్ అమలు జరుగుతున్న నేపథ్యంలో ఎందరో ఆదివాసులు,రేణుకా లాంటి వాళ్ళు సమిధలు అవుతున్నారు.అంతే కాదు ప్రస్తుత పాలకుల తీరుతో పాటు, గతంలోనీ చెన్నారెడ్డి, రాజశేఖర్ రెడ్డి పాలనను ఉదాహరించ వచ్చు. ప్రతి ఎన్నికలప్పుడు మాత్రం శాంతి చర్చల ప్రస్తావన రాజకీయ పార్టీలు తీసుకువచ్చి తదుపరి విస్మరిస్తున్నాయి.ఇందుకు ఛత్తీస్ ఘడ్ ఎన్నికలు మినహాయింపు ఏమి కాదు. చర్చల అంశం కొత్త కాక పోయిన రేణుకా ఎన్‌కౌంటర్ తదుపరి మళ్ళీ ముందుకు వచ్చింది. ఒక్కటి మాత్రం నిజం ఈ దేశ పౌరులు శాంతి కోరుకుంటున్నది నిజం.

**ఎన్‌కౌంటర్‌లతో ఆగుతుందా?**

ఎన్ కౌంటర్ లతోనే మావో యస్ట్ సమస్యను తుద ముట్టించ వచ్చు అని పాలకులు భావిస్తున్నారా? కానీ అది నిజం కాదని చరిత్ర చెప్తున్నది. 1964 లో సీపీఐ నుంచి సిద్ధాంత విభేదాలతో సిపిఎం ఆవిర్భవించింది. అవే విభేదాలతో 1967 లో చారుమజుందార్, కానుసన్యాల్ నాయకత్వంలో నక్సల్ గ్రూప్ ఏర్పడింది. పశ్చిమ బెంగాల్ రాష్ట్రం డార్జిలింగ్ జిల్లాల్లోని నగ్జల్ భరి గ్రామం లో రైతాంగ పోరాటం తో ఆ గ్రామం పేరు మీదనే నగ్జలైట్ పార్టీ ఏర్పడింసాయిధ పోరాటం పిలుపు వచ్చింది.ఈ ఉద్యమానికి నాయకత్వం వహించిన చారు మజుందార్ అప్పుడు సిపిఎం జిల్లా కార్యదర్శి హోదాలో వుండే వారు.తదుపరి బెంగాల్ లో ఈ ఉద్యమం అణిచి వేత గురి కావడం తో శ్రీకాకుళం కు విస్తరించింది.అక్కడ రింజిం, తాబెల్ల నాయుడుతో పాటు ఆదిభట్ల కైలాసం, పానిగ్రహి, వేంపటపు సత్యం, పంచాది కృష్ణ మూర్తి, నిర్మల,భాస్కర్ లాంటి వారు నాయకత్వం వహించి ఉద్యమంలో మరణించారు. తాబేలు నాయుడుతో పాటు అతని ముగ్గురు కుమారులు, పాలేరులు తో కలిపి 9 మందిని ఒకే సారి ఎన్ కౌంటర్ చేసిన ఉద్యమం ఆగలేదు.దీనికి తోడు ఉద్యమం ప్రారంభించిన చారు మజుందార్,సన్యల్ లాంటి ఎందరో అగ్ర నాకులు మరణించారు.కానీ ఉద్యమం బెంగాల్, శ్రీకాకుళం దాటి ఆర్ ఈ సి వేదికగా జగిత్యాల జైత్ర యాత్ర తో ఉత్తర్ తెలంగాణ తో పాటు ఉమ్మడి రాష్ట్రం మొత్తం మళ్ళీ ఊపిరి పోసుకున్నది.ఉత్తర తెలగాణలో నక్సల్ చరిత్ర,త్యాగాలు తక్కువేమీ కాదు.పాలేరు వ్యవస్థను రద్దు,వెట్టి చాకిరీ నిర్మూలన, దొరతనం పోయింది.సింగరేణి, ఆర్టీసీ,విద్యార్థి ఇతర అన్ని రంగాలలో విస్తరించింది.ఇక్కడ నిర్బంధం పెర్గడం ఇక్కడ నుంచి ఛత్తీస్ ఘడ్ తో పాటు దేశ వ్యాప్తంగా విస్తరించింది.ఈ దశలో ఈ సమస్యను కేవలం శాంతి భద్రతల సమస్యగా కాకుండా, ఎన్‌కౌంటర్ లు ప్రదానం కాకుండా,సామాజిక,ఆర్థిక ,సాంఘిక సమ్యాల గా కూడా ఆలోచిస్తే పరిష్కారం దొరుకుతుంది .ఇందులో భాగంగానే గత నెల 24 న మేధావులు సమావేశం అయి శాంతి చర్చలకు దారి చూపారు.దీనికి స్పందిస్తూ చర్చలకు మావోయిస్టు పార్టీ చర్చలకు అనుకూలంగా ప్రకటన విడుదల చేశారు.ఇక పౌర సమాజం ప్రభుత్వ స్పందన వైపు చూస్తున్నారు.

**సమిధలవుతున్న ఆదివాసులు**

ఈ దేశ మూల వాసులైన,ఆది వాసులు ఈ సమస్య తో సమిధలు అవుతున్నారు. కగార్ ఆపరేషన్ లో చనిపోతున్నది ఎక్కువ ఆదివాసులు.అభుజ్ మడ్ అడవులను పోలీసులు జల్లెడ పడుతుండడం తో పచ్చని అడవి రక్త సిక్తం వుతున్నది.ఆదివాసులు చిన్నాభిన్నం అవుతూ బతుకుకు బద్రత లేకుండపోతున్నది. 2005 లో సల్వాజుడుం, 2017 గ్రీన్ హంట్2019 లో ఆపరేషన్ సమాదాన్,2021 ఆపరేషన్ ప్రహర్ ఇప్పుడు ఆపరేషన్ కాగర్ తో ఆదివాసులు ముఖ్యంగా సమిధలు అవుతున్నారు.

**ఖనిజ సంపద కోసమా?**

ముఖ్యంగా ఛత్తీస్ ఘడ్ లోని అతి ముఖ్యమైన ఖనిజ సంపదను కార్పొరేట్ సంస్థలకు అప్పగించడానికి ఈ ఆపరేషన్లు అని హక్కుల సంఘాల నేతలు, మావోయిస్టు లు ఆరోపిస్తున్నాయి.ఇప్పటికే 140 కి పైగా కార్పొరేట్ సంస్థలతో ఒప్పందం కుర్చుకున్నట్లు అవి ఆరోపిస్తున్నాయి.అందుకే అటవిని జల్లెడ పట్టుతున్నాట్లు విమర్శలు వున్నాయి.ఆది వాసులను అడవికి దూరం చేసి,అడవిని నరికి ,ఖనిజ సంపదను దార్దత్తం చేయడానికిఈ దేశ మూల వాసులను ఆగం చేస్తున్నట్లు ఆరోపణలు వున్నాయి.నిజానికి అటవీ మీద ఆదివాసులకు చట్ట ప్రకారంగా అనేక హక్కులు వున్నాయి. ఏది ఏమైనా మేధావుల శ్రమ ఫలించి శాంతి చర్చలు జరగాలని,దీనితో ఆదివాసుల బతుకు కు భద్రతచేకూర్పడాలని అందరూ ఆశిస్తున్నారు.



**- పోతుల పరంధాం కుమార్**
**సీనియర్ జర్నలిస్టు**
**9705346713**

# రాష్ట్రపతి భవన్‌కు సుప్రీం డెడ్‌లైన్!

మొదటిపేజీ తరువాయి..

సంబంధించిన గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చింది. రాష్ట్రపతి, గవర్నర్ ఆమోదం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం 10 చట్టాలను నోటిపై చేయడం రాజ్యాంగ చరిత్రలో ఇదే మొదటిసారి. శాసన సభ ఆమోదించిన బిల్లులను గవర్నర్ సమ్మతించకపోవడం, పునఃపరిశీలనకు కూడా పంపకపోవడంపై తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించగా, గవర్నర్ తీరును అత్యున్నత న్యాయస్థానం తప్పుపడుతూ ఆ 10 బిల్లులకు మార్చి 8న క్లియరెన్స్ ఇచ్చింది. ఈ క్రమంలో దేశ చరిత్రలో తొలిసారి రాష్ట్రపతి, గవర్నర్ అనుమతి లేకుండా 10 బిల్లులు ఆమోదం పొందాయి. తమిళనాడుకు చెందిన పెండింగ్ బిల్లులు ఆమోదించినట్లుగా ఇటీవల దేశ సర్వోన్నత న్యాయస్థానం సంచలన తీర్పు వెలువరించింది. తాజాగా తమిళనాడు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రపతి, గవర్నర్ ఆమెదం లేకుండానే 10 చట్టాలను నోటిపై చేసింది. ఈ మేరకు గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. రాజ్యాంగ చరిత్రలో ఇలా జరగడం ఇదే తొలిసారి. అసెంబ్లీ ఆమోదం తెలిపిన బిల్లులను గవర్నర్ తన దగ్గరే ఉంచుకున్నారని.. దీనికి ఎలాంటి సమాధానం ఇవ్వలేదని ఆరోపిస్తూ స్టాలిన్ ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. వెనక్కి పంపిన బిల్లులను తిరిగి పంపితే.. రెండోసారి ఆమోదించి పంపినా ఆమోదం తెల్పలేదని పేర్కొంది. దీంతో సుప్రీం ధర్మాసనం.. ఆ బిల్లులు ఆమోదించినట్లుగా పేర్కొంది. ఈ సందర్భంగా గవర్నర్ తీరును తీవ్రంగా తప్పుపట్టింది. బిల్లులు ఆమోదించకుండా ఎందుకు తొక్కిపెట్టారని నిలదీసింది. సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పు చరిత్రాత్మకమని తమిళనాడు సీఎం స్టాలిన్ అభివర్ణించిన సంగతి తెలిసిందే.

# ‘జమిలి’తో దేశానికి మేలు

మొదటిపేజీ తరువాయి..

నిర్వహించిన మేధావుల సదస్సులో ఆయన మాట్లాడారు. సాంకేతికత సాయంతో జమిలి ఎన్నికలు జరపడం కష్టం కాదని చెప్పారు. కొన్ని పార్టీలు దీన్ని వ్యతిరేకించడంలో రాజకీయ కోణం తప్ప మరేమీ లేదని పేర్కొన్నారు. జమిలి ద్వారా ఎన్నికల ఖర్చు ఆదా అవుతుందన్నారు. అధికారం పోతే కొన్ని పార్టీలు తట్టుకోలేకపోతున్నాయని, సంయమనం కోల్పోతున్నాయని ఎద్దేవా చేశారు. పార్టీ ఫిరాయింపులు ప్రజాస్వామ్యానికి చేటు అని పేర్కొన్నారు. పార్టీ మారే నేతలు పదవికి రాజీనామా చేయాలనే నిబంధన రావాలని వెంకయ్యనాయుడు సూచించారు. అలాగే రాజకీయనేతలు సంయమనంతో మాట్లాడాలని, నిందలు, అసభ్య పదజాలం ఉపయోగించే సంస్కృతి మంచిది కాదన్నారు. గత ఎన్నికలలో బూతులు మాట్లాడిన నేతలు అందరూ ఓడిపోయారు.. వారు ఎవరో మీకే తెలుసు అంటూ సెటైర్లు వేశారు. అసెంబ్లీలో అభివృద్ధి, సిద్ధాంతాలు, సమస్యలపై చర్చల కంటే నేతల బూతులు ఎక్కువయ్యాయి.. అసెంబ్లీలో బట్టలు చించుకుని కొట్టుకునే పరిస్థితికి తెచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు.. ఇంట్లో ఉండే అమ్మను, భార్యను తమ నేతలతో బూతులు తిట్టించి కొందరు రాక్షసానందం పొందారన్న ఆయన.. నువ్వే నా.. మేం అంతే అంటూ మరికొద్దిమంది బూతులు మాట్లాడుతున్నారని అన్నారు. గత ఎన్నికలలో భూతులు మాట్లాడిన నేతలు అందరూ ఓడిపోయారు.. వారు ఎవరో మీకే తెలుసు.. ప్రజలు అందరూ ఆ నేతల బూతులు వినలేక.. పోలింగ్ బూత్‌లోకి వెళ్లి ఓటు వేసి ఓడించారు.. బూతులు కంటే పోలింగ్ భూత్ గొప్పది.. బలమైనది అని పేర్కొన్నారు. ఎమ్మెల్యేలు ప్రజలకు అందుబాటులో ఉండాలి.. భాషను జాగ్రత్తగా వాడాలి అని వెంకయ్య నాయుడు సూచించారు.. ఇక, ఉచిత పథకాలకు నేను వ్యతిరేకం... చదువు, వైద్యం మాత్రమే ఉచితంగా ఇవ్వాలి.. కానీ, ఉచితపథకాల వల్ల నష్టం తప్ప లాభం ఉండదు అన్నారు.. మరోవైపు, ఒకే దేశం ఒకే ఎన్నిక వల్ల సమయం ఆదా, ఖర్చు ఆదా అవుతుందన్నారు.. ఎన్నికల ఖర్చు వేలకోట్లుకు చేరింది.. నేను ఎమ్మెల్యేగా పోటీ చేసిన సమయంలో ప్రజలు విరాళంగా కొంత డబ్బులు ఇచ్చారు.. నేను రూపాయల జేబులో నుండి తీయలేదు.. ఒక్క రూపాయి జేబులో వేసుకోలేదని గుర్తుచేసుకున్నారు.. రాజకీయాల్లో కులం, ధనం, మతం లేకుండా చేయాలి.. కానీ, కులం, డబ్బులు, క్రిమినల్స్‌కి ఇప్పుడున్న పార్టీలు ప్రధాన్యత ఇస్తున్నాయన్నారు. ఇది విపరీత పరిణామాలకు దారితీస్తోందని గుర్తించాలని అన్నారు.

# వనజీవి పద్మశ్రీ రామయ్య ఇకలేరు

మొదటిపేజీ తరువాయి..

భార్య, ముగ్గురు కొడుకులు, ఒక కూతురు ఉన్నారు. కాగా ఇద్దరు కుమారులు ఇప్పటికే వివిధ కారణాలతో చనిపోయారు. రామయ్య మృతితో ప్రకృతి ప్రేమికులు శోక సంద్రంలో మునిగిపోయారు. రామయ్యను కడసారి చూడటానికి జనం భారీగా తరలి వచ్చారు. బీఆర్ఎస్ మాజీ ఎంపీ సంతోష్, సీఎం రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క సహా పలువురు రాజకీయ నేతలు రామయ్య మృతిపట్ల సంతాపం తెలిపారు. 1937, జూలై 1న దరిపెల్లి లాలయ్య, పుల్లమ్మ దంపతులకు రామయ్య జన్మించారు. ఆయన ఇంటిపేరు దరిపల్లి రామయ్య అయినప్పటికీ వనజీవిగా మార్చుకున్నారు. ఆయనను చెట్ల రామయ్య అనికూడా పిలుస్తారు. 50 ఏండ్లుగా అలుపెరగకుండా విత్తనాలు చల్లుతూ మొక్కలు పెంచేందుకు ప్రయత్నించారు. వేసవిలో విత్తనాలు సేకరించి తొలకరి రాగానే వాటిని ఆయా ప్రాంతాల్లో చల్లుతుండేవారు. ఇలా 120 రకాల మొక్కల చరిత్రను అలవోకగా చెప్పగలరు వనజీవి. మూడు కోట్ల మొక్కలు నాటాలన్నదే తన లక్ష్యమని వనజీవి రామయ్య చెప్తుండేవారు. తెలంగాణ ప్రభుత్వం ఆరో తరగతి సాంఘీకశాస్త్రంలో వనజీవి గురించి పాఠ్యాంశంగా చేర్చింది. అదేవిధంగా మహారాష్ట్ర ప్రభుత్వం అక్కడి తెలుగు విద్యార్థుల కోసం 9వ తరగతి తెలుగు పుస్తకంలో రామయ్య జీవితం పాఠ్యాంశంగా బోధిస్తున్నది.రామయ్యకు భార్య జానమ్మ, నలుగురు సంతానం. ఓవైపు కుటుంబ భారాన్ని మోస్తూనే.. నాలుగు దశాబ్దాలకు పైగా మొక్కలు నాటుతూ వచ్చారు. మనుమళ్లు, మనుమరాళ్లకు కూడా ఆయన చెట్ల పేర్లే పెట్టారు. ఒకామె పేరు చందనపుష్ప, ఇంకో మనుమరాలు హరిత లావణ్య. కుబంధపుష్ప అని ఇంకో పాపకు పెట్టాడు. మరో మనవరాలికి వనశ్రీ అని నామకరణం చేశారు. కోటికిపైగా మొక్కలను నాటి ట్రీ మ్యాన్ ఆఫ్ ఇండియాగా గుర్తింపు పొందిన రామయ్య సేవలకుగాను పలు సంస్థలు అవార్డులతో సత్కరించాయి. 2005లో సెంటర్‌ఫర్ మీడియా సర్వీసెస్ సంస్థ నుంచి మనమిత్ర అవార్డులో ఇచ్చింది. యూనివర్సల్ గ్లోబల్ పీస్ అనే అంతర్జాతీయ సంస్థ ఆయనకు గౌరవ డాక్టరేట్ ప్రధానం చేసింది. 1995లో భారత ప్రభుత్వం నుంచి వనసేవా అవార్డు లభించింది.

**వనజీవి రామయ్య మృతికి పలువురు సంతాపం**

వనజీవి రామయ్య మృతికి పలువురు ప్రముఖులు సంతాపం తెలిపారు. ఆయన మరణ వార్త తెలుసుకుని తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. ఉభయ తెలుగు రాష్ట్రాల సిఎంలు రేవంత్ రెడ్డి, చంద్రబాబు, మాజీ సిఎం కెసిఆర్ తదితరులు తీవ్ర సంతాపం తెలిపారు. పద్మశ్రీ వనజీవి రామయ్య మృతి పట్ల తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. ప్రకృతి లేనిదే మనుగడ లేదని బలంగా నమ్మిన వ్యక్తి ఆయన అని చెప్పారు. వ్యక్తిగా మొక్కలు నాటి సమాజాన్నే ప్రభావితం చేసిన వ్యక్తి రామయ్య అన్నారు. ఆయన మరణం సమాజానికి తీరని లోటు- అని పేర్కొన్నారు. రామయ్య సూచించిన మార్గం నేటి యువతకు ఆదర్శమన్నారు. వనజీవి రామయ్య మరణం పట్ల భారాస అధినేత కేసీఆర్ సంతాపం వ్యక్తం చేశారు. పచ్చదనం పరిరక్షణ కోసం వనజీవి చేసిన కృషిని స్మరించారు. ఆయన మరణంతో తెలంగాణ ఒక ప్రపంచ పర్యావరణవేత్తను కోల్పోయిందన్నారు. పర్యావరణం కోసం ఆయన చేసిన త్యాగం అసమాన్యమైనదని వివరించారు. హరితహారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఆయన అందించిన సహకారం గొప్పదన్నారు. రామయ్య కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. రామయ్య మరణ వార్త తెలిసి తీవ్ర విచారానికి లోనైనట్లు ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. పచ్చదనం ప్రాధాన్యత చెప్పిన రామయ్య నేటితరానికి ఆదర్శమని చెప్పారు.

## 400 ఎకరాలు ఎవరికి తాకట్టుపెట్టారు

**ఎమ్మెల్యే హరీష్ రావు అనుమానం**



**హైదరాబాద్- నీలగిరివార్త :** కంచ గచ్చిబౌలి భూములను మేము తనఖా పెట్టుకోలేదని ఐసీఐసీఐ బ్యాంకు విడుదల చేసిన ప్రకటనపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రంగా స్పందించారు. టీ-జీఐఐసీ ద్వారా 400 ఎకరాలు తనఖా పెట్టి రుణం పొందామని అసెంబ్లీలో నేను అడిగిన ప్రశ్నకు ప్రభుత్వం సమాధానం చెప్పింది. మరి నేడు ఐసీఐసీఐ బ్యాంక్ మేము తనఖా పెట్టుకోలేదు అని చెబుతోంది. అంటే ఆ 400 ఎకరాల కంచ గచ్చిబౌలి భూమిని ప్రభుత్వం ఎవరి వద్ద తనఖా పెట్టినట్లు? రేవంత్ రెడ్డి తన బ్రోకర్ కంపెనీలకు తనఖా పెట్టారా? 400 ఎకరాల తనఖా విషయంలో దాగి ఉన్న చీకటి కోణం ఏమిటి? అని హరీశ్‌రావు ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం దీనిమీద శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామని హరీశ్‌రావు పేర్కొన్నారు. మేము తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్‌కి(టీ-ఎస్ఐఐసీ) ఎటు-వంటి మార్టిగేజ్ రుణం అందించలేదని, అలాగే ఈ బాండ్ల జారీకి సంబంధించి టీ-ఎస్ఐఐసీ మా వద్ద ఎట్టి స్థలాన్ని మార్టిగేజి చేయలేదని స్పష్టంగా తెలియజేయదల్చు కున్నాము. మేము కేవలం బాండ్ల జారీ ద్వారా వచ్చే నిధుల స్వీకరణ, వడ్డీ చెల్లింపునకు సంబంధించి టీ-ఎస్ఐఐసీకి అకౌంటు- బ్యాంకుగా మాత్రమే వ్యవహరించాము.’ అని అన్నారు.

## నల్లగొండలో వ్యక్తి దారుణ హత్య

**నల్లగొండ- నీలగిరివార్త :** నల్లగొండ జిల్లా కేంద్రంలో గురువారం రాత్రి దారుణ హత్య జరిగింది. టూ టౌన్ పోలీస్ స్టేషన్ పక్కనే గుర్తుతెలియని దుండగులు వేటకొడవళ్లతో ఓ వ్యక్తిని నరికి చంపేశారు. రామగిరి ప్రాంతంలోని గీతాంజలి కాంప్లెక్స్‌లో సురేశ్ (37) మణికంఠ లేజర్ కలర్ ల్యాబ్‌ను నిర్వహిస్తున్నారు. రాత్రి సమయంలో సురేష్ ల్యాబ్‌లో ఉండగా, గుర్తు తెలియని దుండగులు మాస్కులతో వచ్చి వేట కత్తులతో ఒక్కసారిగా దాడిచేశారు. గుండెలో, మెడపై దారుణంగా నరికారు. తప్పించుకునే ప్రయత్నం చేసినా దుండగులు వదిలిపెట్టలేదు. దీంతో ఘటనా స్థలంలోని ఆయన మృతిచెందారు. కుటుంబ కలహాలా, పాత కక్షలు ఏమైనా ఉన్నాయా.. అనే కోణంలో టూ టౌన్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. సంఘటనా స్థలానికి డీఎస్పీ శివరాం రెడ్డి చేరుకుని వివరాలు సేకరించారు. సీసీటీవీ ఫుటేజీని పరిశీలించారు.

## సోనియా, రాహుల్ గాంధీ ఆస్తులు జప్తు

మొదటిపేజీ తరువాయి..

ఉపయోగించి రూ.18 కోట్ల నకిలీ విరాళాలు, రూ.38 కోట్ల నకిలీ అద్దెలు, రూ.29కోట్ల నకిలీ ప్రకటనల ద్వారా అక్రమంగా డబ్బు సంపాదించిందని ఈడీ ఆరోపిస్తోంది.ఈ వ్యవహారంలో మనీలాండరింగ్ జరిగిందని ఈడీ దాదాపు నిర్ధారణకు వచ్చింది. అందుకే పీఎంఎల్ఏ కింద ఆస్తులను జప్తు చేసేందుకు చర్యలు తీసుకుంటోంది.

## బిఆర్ఎస్ సభకు అనుమతి ఎందుకివ్వరు

మొదటిపేజీ తరువాయి..

వివాదాన్ని ప్రస్తావించిన కేటీఆర్, ఆ భూములను ఎవరైనా కొనుగోలు చేస్తే మేము అధికారంలోకి వచ్చాక తిరిగి రికవరీ చేస్తాం అని హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని పెద్ద ఫేక్‌గా అభివర్ణించిన కేటీ-ఆర్, ఆయన బదులుగా అపరిచితుడు అని విమర్శించారు. తమ హయంలో ప్రభుత్వ సంస్థలు భూములు అమ్మాయని అంగీకరించిన కేటీఆర్, ప్రస్తుతం బ్రోకర్ల చేతిలో భూములు అమ్మబడుతున్నాయంటూ ఆరోపించారు. పదివేల కోట్ల రుణం కోసం రూ.170 కోట్లు బ్రోకర్ కమిషన్ చెల్లించారని, బీజేపీ ఎంపీ , బొంబాయి బ్రోకర్ కలిసి తాకట్టు పెట్టారని ఆరోపించారు. మూసీ నదిపై జరుగుతున్న అభివృద్ధి పనులను అడ్డుకునేలా ప్రజలను దారి తప్పిస్తున్నారని, ఈ ప్రాజెక్టు వెనక లక్షా 50 వేల కోట్ల అవినీతి దాగి ఉందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతికి కళ్లెం వేసే శక్తి బీఆర్ఎస్‌కే ఉందని స్పష్టం చేశారు. బీజేపీ, కాంగ్రెస్ వేరేవేరు అని అనుకుంటే విచారణకు ఆదేశించండి అంటూ సవాల్ విసిరారు.

## మీనాక్షి మేడమ్ మాకొద్దు!

మొదటిపేజీ తరువాయి..

యూనివర్సిటీ కి వెళ్లి స్టూడెంట్స్ తో భేటీ కావడం ప్రతిపక్షాలకు అస్త్రంగా మారింది. పార్టీలో అందరూ ఒకటే అనే సిద్ధాంతంతో మీనాక్షి పని చేస్తున్నారు. ఇది సీనియర్లకు మింగుడు పడడం లేదని తెలుస్తోంది. తమ సిఫారసులను పట్టించుకోవ డం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు గాంధీభవన్ లో చర్చ సాగుతోంది. రాహుల్ గాంధీ టీమ్‌లో మీనాక్షి కీలకంగా ఉన్నారు. ఈ నేపథ్యంలోనే అధికారంలో ఉన్న తెలంగాణ రాష్ట్ర బాధ్యతలు అప్పగించారన్న ప్రచారం ఉంది. ఇక్కడ ప్రభుత్వాన్ని కాపాడుకోవా ల్సిన బాధ్యత ఉందని ఈ క్రమంలో పార్టీని బలోపేతం చేయడం, నిజమైన కార్యకర్తలకు న్యాయం చేయడం అన్న లక్ష్యంగా మీనాక్సి నటరాజన్ ను తెలంగాణ ఇన్చార్జిగా నియమించింది హైకమాండ్. అయితే ప్రస్తుతం సీనియర్లు ఆగ్రహంగా ఉన్న ఈ తరుణంలో ఆమెను కొనసాగిస్తారా? లేక పక్కకు పెడతారా?అన్న అంశంపై తెలంగాణ పాలిటిక్స్ లో ఉత్కంఠగా మారింది.

## 400 ఎకరాలు కాపాడాం

మొదటిపేజీ తరువాయి..

గచ్చిబౌలి భూములపై ఎలాంటి వివాదాలు లేవు. రాష్ట్ర ప్రజల సంక్షేమ కార్యక్రమాల కోసమే నిధులు సేకరిస్తున్నాం అని శ్రీధర్‌బాబు తెలిపారు. ఇదిలావుంటే కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై మాజీ మంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ చేసిన ఆరోపణలను భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి ఖండించారు. కేటీ-ఆర్ నోటికొచ్చినట్లు-గా మాట్లాడి ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఆయన మాటల్లో ఏమాత్రం వాస్తవం లేదన్నారు. టీ-జీఐఐసీకి ఐసీఐసీఐ బ్యాంకు రుణం ఇచ్చినట్లు- కేటీఆర్ చెప్పడంలో వాస్తవం లేదన్నారు. టీ-జీఐఐసీ ఫేస్ వాల్యూ చూసి 27 కంపెనీలు బాండ్లు కొనుగోలు చేశాయని, తద్వారా వచ్చిన డబ్బులే ఐసీఐసీఐ బ్యాంక్ ద్వారా టీ-జీఐఐసీలో పడ్డాయని వివరించారు. ఐసీఐసీఐ బ్యాంకు రుణంపై కేటీ-ఆర్ చేసిన వ్యాఖ్యలతో.. కంచ గచ్చిబౌలి భూములు.. హెచ్‌సీయూ, అటవీ శాఖవి కాదని తేలిపోయిందని కిరణ్‌కుమార్ అన్నారు. పేద ప్రజలు సన్న బియ్యం అన్నం తింటుంటే.. భారాస నాయకులు ఓర్చుకోలేకపోతున్నారని విమర్శించారు.

## కాంగ్రెస్ పాలనతో ప్రజల జీవనంలో మార్పు

మొదటిపేజీ తరువాయి..

మహిళలకు ఉచిత ప్రయా ణ సౌకర్యం కల్పించడం ద్వారా వారి ఆర్థిక భారం తగ్గించడం సాధ్యమైంది. గ్యాస్ సిలిండర్ ధరలు దేశవ్యాప్తంగా పెరుగుతున్న సమయంలో, తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వినూత్నంగా నిలిచింది. ఇళ్లకు ఉచితంగా 200 యూనిట్ల వరకు విద్యుత్ ఇవ్వడం ద్వారా మధ్య తరగతి మరియు పేద కుటుంబాలకు భారం తగ్గింది. ఆరోగ్య సంరక్షణలో అద్భుతమైన పరిష్కారంగా, సామాన్య ప్రజలకు వైద్య ఖర్చులను భరించే అవకాశం. ఇప్పటికే ఉన్న రేషన్ సౌకర్యాన్ని మరింత మెరుగుపరిచి, అధిక నాణ్యత కలిగిన బియ్యాన్ని ఉచితంగా అందించడం ద్వారా పోషకాహార భద్రతను పెంచారు. సీఎం రేవంత్ రెడ్డి ఈ టీ-÷-వట్ చివర్లో, ‘ఇది మార్పు..!! ఇది ప్రజల ప్రభుత్వం..!!‘ అంటూ తన ప్రభుత్వ తీరును గర్వంగా ప్రకటించారు. ప్రజల ఆకాంక్షలకు తగ్గ విధంగా చర్యలు తీసుకుంటామని, ఇది సరళమైన హామీ కాదని - అమలులోనే చూపిస్తున్నామని తెలిపారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

ఆదివారం 13-4-2025





## ఆర్కే పురం ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం చైర్మన్ పాలకమండలి

### ప్రమాణ స్వీకారోత్సవంలోపాల్గొన్న పోచంపల్లి రమణారావు



ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త

నూతనంగా డైరెక్టర్ గాఎన్నికైన కానాల శ్యాంసుందర్రావు ను తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి తరపున రాష్ట్ర అధ్యక్షులు పోచంపల్లి రమణారావుఘనంగా సత్కరించడం జరిగింది. దేవాలయం అధ్యక్షుడిగా తలారి రమేష్ నేత పాలక వర్గ సభ్యులుగా బొడ్డుపల్లి మహేందర్, దుర్గాప్రసాద్, పి వెంకటేశ్వర్లు ,అన్నపూర్ణ ,విజయలక్ష్మి ఉమామహేశ్వరి ,ఎం శ్రీనివాస్ గుప్తా, ఎం. శ్రీమన్నారాయణ , సుజాత ,బి .వెంకటేశ్వర్లు ,పి . శ్రీనివాస్ తదితరులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాణాల శ్యాంసుందర్రావు డైరెక్టర్ గా ఎన్నిక కావటాన్ని పలువురు తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్రపక్షానఘనంగా సత్కరించారు. మునుముందు కానాల శ్యాంసుందర్రావు ఎన్నో ఉన్నతమైన పదవులు అధిరోహించాలని పలువురు బ్రాహ్మణ నాయకులు ప్రశంసించారు. ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు దేవులపల్లి రంగారావు, రాష్ట్ర కోశాధికారి మంత్రి సునీల్, దేవులపల్లి అశోక్ కుమార్ ,అక్కినేపల్లి పురుషోత్తమరావు, గూడ రాజేశ్వరరావు, గూడ జయరాం ,గుండ్లపల్లి శ్యాంసుందర్రావు, విజయ్ కుమార్ ఎన్. రఘు,బడంగ్ పేట బ్రాహ్మణ అధ్యక్షులుమంగు రాఘవరావు, గంప మాధవరావు. తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత టైలరింగ్ బ్యూటీషియన్ నేర్పించిన మాజీ కౌన్సిలరు

### ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి చే సర్టిఫికేట్‌ల పంపిణీ



( ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)

తుర్కయాంజల్ మున్సిపాలిటీ మునగనూర్ గ్రామంలో 200 మంది మహిళలకు 15 వ వార్డ్ మాజీ కౌన్సిలర్ స్వాతి అమరెందర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఉచిత టైలరింగ్ మరియు బ్యూటీషియన్ నేర్పించడం జరిగింది. ఇందులో భాగంగా శనివారం ఇబ్రహీంపట్నం శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి చేతుల మీదుగా సర్టిఫికేట్ లను ఇద్దరి పేద వారికి కుట్టు మిషన్లు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్ రెడ్డి యాదిరెడ్డి బలవంత్ రెడ్డి మరియు దన్ రాజ్ గౌడ్,రమేష్ గౌడ్,వెంకట్ రెడ్డి, కుమార్ గౌడ్,బుచ్చి రెడ్డి,లక్ష్మణ్, బాల్ రాజ్ గౌడ్, పాండు, మధుసూదన్ రెడ్డి , పోచయ్య, యాదగిరి పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాలలో కమలా విద్యార్థుల విజయభేరి






మార్కాపురం,, ఏప్రిల్ 12, నీలగిరి వార్త:

నేడు ప్రకటించిన ఇంటర్ ఫలితాలలో తమ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి రాష్ట్ర స్థాయిలో నిలిచారని కమలా జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ దేసు సుధాకర్ ఒక ప్రకటన లో తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరం ఎం పి సి విభాగం లో దేవండ్ల అశోక్ 470 మార్కులకు గాను 465 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో రెండవ స్థానం, పట్టణంలో మొదటి స్థానం లో నిలిచారని,తరువాత స్థానంలో గర్రె నిశ్చల 463 మార్కులు, షేక్ సబిహా 463 మార్కులు, 460 కి పైగా మార్కులు 10 మంది సాధించారని, అలాగే బై పి సి విభాగం లో షేక్ షాహిన్ 440 మార్కులకు గాను 433 మార్కులతో పట్టణంలో ద్వితీయ స్థానం, లింగాల ప్రిస్కిల్ల 440 మార్కులకు గాను 431 మార్కులు సాధించారు. ఇంటర్ రెండవ సంవత్సరం ఎం పి సి విభాగం లో టి జిష్ణు సాయి ప్రణవ్ 1000 మార్కులకు గాను 982 మార్కులతో కళాశాలలో మొదటి స్థానం, బై పి సి విభాగంలో ఇమ్మడి కిరణ్ 978 మార్కులతో మొదటి స్థానం సాధించారు. అత్యుత్తమ మార్కులతో పాటు అత్యధిక పాస్ పర్సెంటేజీ తో మా విద్యార్థులు ముందున్నారని ప్రిన్సిపాల్ తెలిపారు. కమలా విద్యాసంస్థల కరెస్పాండెంట్ పెను గొండ పవన్ కుమార్ మా అధ్యాపకులు సాధారణ విద్యార్థులతో కోర్పొరేట్ సంస్థలకు దీటుగా పోటీపడి రాష్ట్ర స్థాయి మార్కులు సాధించారని,విద్యార్థుల కు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## మార్కాపురం తాసిల్దార్ చిరంజీవికి తప్పిన పెను ప్రమాదం



నీలగిరి వార్త ఏప్రిల్ 12 శనివారం మార్కాపురం

స్వల్ప గాయాలతో బయటపడ్డ తాసిల్దార్ చిరంజీవి ఈ ప్రమాదంలో కారు పూర్తిగా ధ్వంసం కాగా తాసిల్దార్ కు స్వల్ప గాయాలతో బయటపడ్డ వైనం

ఉదయం మార్కాపురం నుండి ఒంగోలు వెళ్లే క్రమంలో పొదిలి దగ్గర తిరగబడ్డ కారు. వాహనం స్వయముగా నడుపుతూ వెళ్లే క్రమంలో గ్రామంలో ఎదురుగా వచ్చే వాహనాన్ని తప్పించబోయిన క్రమంలో బోల్తాపడ్డ కారు. ఈ సంఘటనతో తాసిల్దార్ కు స్వల్ప గాయాలతో తప్ప ఎటువంటి ప్రాణాపాయం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్న సిబ్బంది. విషయం తెలుసుకున్న సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి బయలుదేరినట్లు సమాచారం.

## మారిన తత్కాల్ టికెట్ బుకింగ్ నియమ నిబంధనలు

### ఏప్రిల్ 15 నుంచే అమలు



కూకట్ పల్లి ఏప్రిల్ 12 నీలగిరి వార్త :

ఇండియన్ రైల్వే తత్కాల్ టికెట్ బుకింగ్ ప్రక్రియలో కొన్ని కీలకమైన మార్పులు చేసింది.. కొత్త రూల్స్ 2025 ఏప్రిల్ 15 నుంచి అమలులోకి రానున్నాయి. టికెట్ రిజర్వేషన్ ప్రక్రియను క్రమబద్ధీకరించడమే లక్ష్యంగా ఐ ఆర్ సి టి సి ఈ రూల్స్ తీసుకొచ్చింది.తత్కాల్ అనేది ప్రయాణీకులకు.. తక్కువ సమయంలో అత్యవసర ప్రయాణ టిక్కెట్లను అందించడానికి భారతీయ రైల్వే ప్రవేశపెట్టిన ఒక విధానం. ఈ విధానం ద్వారా లక్షలాది మంది ప్రయాణికులు ప్రయోజనం పొందినప్పటికీ.. తత్కాల్ సిస్టం ఏజెంట్ దుర్వినియోగం, సాంకేతిక లోపాలు, డిమాండ్-సరఫరా అంతరాయాల కారణంగా కొన్ని సమస్యలు ఎదురవుతూనే ఉన్నాయి.

**కొత్త టైమింగ్**

ఏప్రిల్ 15 నుండి తత్కాల్ బుకింగ్ విషయంలో రానున్న మార్పులలో ఒకటి 'సమయం' అనే చెప్పాలి. క్లాస్ ఆధారంగా సమయం మారుతుంది. తత్కాల్ టికెట్స్ కోసం ఒకరోజు ముందుగానే రిజర్వ్ చేసుకోవాల్సి ఉంటుంది. కొత్త టైమింగ్ ప్రకారం ఏసీ క్లాస్ బుకింగ్స్ ఉదయం 11:00 గంటలకు, నాన్ ఏసీ / స్లీపర్ బుకింగ్ మధ్యాహ్నం 12:00 గంటలకు, ప్రీమియం తత్కాల్ బుకింగ్ ఉదయం 10:30 గంటలకు మొదలవుతాయి. రేపు ట్రైన్ జర్నీ చేస్తున్నామంటే.. ఈ రోజే తత్కాల్ టికెట్ బుక్ చేసుకోవాలి. ఈ విషయాన్ని తప్పకుండా గుర్తుంచుకోవాలి.

ఐ ఆర్ సి టి సి వెబ్‌సైట్ %ఒ% మొబైల్ యాప్‌లో తత్కాల్ టిక్కెట్లను బుక్ చేసుకునే ప్రక్రియను మెరుగైన సామర్థ్యం కోసం అప్‌గ్రేడ్ చేశారు. కొత్త వ్యవస్థ కింద అనుసరించాల్సిన విషయాలు ఈ కింద గమనించవచ్చు..

ఐ ఆర్ సి టి సి అధికారిక వెబ్‌సైట్ లేదా మొబైల్ యాప్‌లోకి లాగిన్ అవ్వండి ట్రైన్, క్లాస్ ఎంచుకోండి (ఏసీ/నాన్ ఏసీ డ్రాప్ డౌన్ నుంచి తత్కాల్ కోటాను సెలక్ట్ చేసుకోండి

ప్రయాణీకుల వివరాలు, ఐడీ ప్రూఫ్ నెంబర్‌ను ఎంటర్ చేయండి.చెల్లింపు పేజీకి వెళ్లి బుకింగ్ పూర్తి చేయండి

**మార్పులు.. చేర్పులు..**

సమయం ఆదా చేయడానికి రిజిస్ట్రేషన్ వినియోగదారుల కోసం ప్రయాణీకుల వివరాలను స్వయంచాలకంగా నింపడం. చెల్లింపు గడువు 3 నిమిషాల నుంచి 5 నిమిషాలకు పెరిగింది. బుకింగ్ లోపాలను తగ్గించడానికి కాప్చా ధృవీకరణ సరళీకృతం చేసారు.యాప్ లేదా వెబ్‌సైట్ రెండింటికీ ఒకేవిధమైన లాగిన్ సిస్టమ్ ఒక తత్కాల్ %ాచీ=% కింద గరిష్టంగా 4 మంది ప్రయాణికులకు మాత్రమే టికెట్స్ బుక్ చేసుకోవచ్చు.తత్కాల్ కోటా కింద ఎటువంటి రాయితీ వర్తించదు.ప్రయాణ సమయంలో గుర్తింపు కార్డు తప్పనిసరి. అని రైల్వే అధికారులు తెలియజేశారు.

## పోలీస్, మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదు

- ఎమ్మెల్యే అండతో కార్పొరేటర్ భర్త అక్రమ నిర్మాణం
- ఉన్నతాధికారులు స్పందించి న్యాయం చేయాలి
- ఘటన స్థలంలో బాధిత కుటుంబం ఆందోళన




వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

తమ భూమిలో అధికార పార్టీకి చెందిన కార్పొరేటర్ అక్రమంగా ఇంటి నిర్మాణం చేపడుతున్న విషయాన్ని పోలీసుల, మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోవడంలేదని బాధిత కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ పరిధిలోని 100 ఫీట్ల రోడ్డు మధురానగర్ (రోడ్ నెంబర్ 4) బాధిత కుటుంబ సభ్యులు ఆందోళన నిర్వహించారు. ఈసందర్భంగా బాధితులు గౌసియా బేగం, అఖిల బేగం, తదితరులు మాట్లాడుతూ ఏనుమాముల శివారు 100 ఫీట్ల రోడ్డులో సర్వేనెంబర్ 257 లో తాము 113 గజాల స్థలాన్ని అన్ని పత్రాలను పరిశీలించి 2001లో పోక మల్లమ్మ వద్ద నుండి కొనుగోలు చేసి 2017లో ఇంటి నిర్మాణానికి పర్మిషన్ సైతం తీసుకున్నట్లు తెలిపారు. రెండు సంవత్సరాల క్రితం తమ స్థలంపై కన్నేసిన స్థానిక కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య దంపతులు తప్పుడు పాత్రలతో ఆక్రమించాలని చూడగా తాము విషయాన్ని అప్పటి పోలీస్ కమిషనర్ రంగనాథ్ దృష్టికి తీసుకు వెళ్లినట్లు తెలిపారు. ఇరువురి పత్రాలను పరిశీలించిన రంగనాథ్ తూర్పాటి సారయ్య సమర్పించిన పత్రాలు నకిలీవని తేల్చి అతనిని రిమాండ్ కు తరలించడం జరిగిందన్నారు. తమ పత్రాలు సరిగ్గానే ఉన్నాయని ఇంటి నిర్మాణం చేసుకోవాలని సిపి తెలుపగా తాము కాంపౌండ్ వాల్ తో పాటు రూమ్ నిర్మించుకున్నట్లు తెలిపారు. కానీ ఇటీవల కాలంలో కార్పొరేటర్ భర్త తూర్పాటి సారయ్య మా స్థలంలో ఇంటి నిర్మాణం మొదలుపెట్టడని తాము వెళ్లి అడగగా తనకు ఎమ్మెల్యే మున్సిపల్ అధికారుల అండ ఉందని ఏమి చేసుకుంటావో చేసుకోమని దురుసుగా ప్రవర్తిస్తున్నాడని అన్నారు. తమ జోలికి వస్తే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయిస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇట్టి విషయాన్ని తాము మున్సిపల్, ఏనుమాముల పోలీస్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన వారు పట్టించుకోవడం లేదన్నారు. పైగా ఏమైనా ఉంటే కార్పొరేటర్ తో సెటిల్మెంట్ చేసుకోవాలని ఉచిత సలహాలు ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తారు. ఇదే సర్వే నెంబర్ లో తూర్పాటి సారయ్య కుటుంబం కొనుగోలు చేసిన స్థలం రోడ్డు నిర్మాణంలో పోగా మిగిలిన 60 నుండి 70గజాల భూమిని 2005లోనే అమ్ముకున్నారని అన్నారు. కొన్నవారు అట్టి భూమిని రిజిస్ట్రేషన్ చేసుకోకుండానే మరణించారని అన్నారు ఇదే అదునుగా భావించిన తూర్పాటి సారయ్య దొంగ పత్రాలు సృష్టించి అతని వారసులతో అక్రమ రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడని ఆరోపించారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు, పోలీసులు స్థానిక ఎమ్మెల్యేలు ఇరువురి పత్రాలు పరిశీలించి తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## కొత్తగా ఎన్నికైన వరంగల్ జిల్లా టి యు డబ్ల్యూ జె ఐజేయూ కార్యవర్గ కమిటీకి సన్మానం

### సన్మానించిన 28వ డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన నవీన్



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

సమాజంలోని నిరుపేదల గొంతుక జర్నలిస్టులు అని 28వ డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన నవీన్ శనివారం అభిప్రాయ పడ్డారు. అవినీతి, పేదరికాన్ని నిర్మూలించడానికి కృషి చేయాలని ఆమె జర్నలిస్టులకు పిలుపునిచ్చారు.శ్రీ బాలానగర్ వెంకటేశ్వర స్వామి ఆలయ సమావేశ మందిరంలో ఐజెయు అనుబంధ తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టియుడబ్ల్యుజె) వరంగల్ జిల్లా యూనిట్ కోసం కొత్తగా ఎన్నికైన కార్యనిర్వాహక సంస్థ అభినందన సమావేశంలో ఆమె మాట్లాడారు.జర్నలిస్టులు పేద ప్రజల సమస్యలను ఎత్తిచూపి, వాటిని జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకువెళ్లి పరుష్కారం చూపితే బిపిఎల్ పేద ప్రజలు తమ సహాయాన్ని ఎప్పటికీ మర్చిపోరు అన్నారు. కొత్తగా ఎన్నికైన అధ్యక్షుడు శ్రీరామ్ రామచందర్, కార్యదర్శి ఎం.దుర్గా ప్రసాద్ వైస్ ప్రెసిడెంట్స్ జె స్వామి, కె వేంకటేశ్వర్లు సంయుక్త కార్యదర్శులు రాజు సతీష్‌లను పూజారులు పరాశరం శ్రీనివాసాచార్యులు, శ్రీధరాచార్యులు , వేంకటేశ్వర్లు మరియు సుదర్శనాచార్యులు ఆశీర్వదించారు.ఫ్రెండ్స్ యూనిట్ ఆర్గనైజర్ గందె నవీన్ శ్రీనివాస పద్మావతి సేవా ట్రస్ట్ కార్యదర్శి బొడ్ల రవీంద్రనాథ్, జి. గోవింద రాజులు, ఆర్య వైశ్య మహాసభ అధ్యక్షుడు దుబ్బ శ్రీనివాసు సంయుక్తంగా %ఖజౌజీ% అధ్యక్షుడు %బా%. రామ చందర్ ఇతర ఎన్నికైన వ్యక్తులకు శాలువాలు పూలమాలలతో సత్కరించారు కార్య క్రమంలో సీనియర్ జర్నలిస్ట్ దివ్వెల పూర్ణ చందర్, %ఖజౌజీ% రాష్ట్ర %ఎశీశీతీఎఱఅఞ్శీతీ% పిన్నా శివ కుమార్, సీనియర్ సిటిజన్ రవ్వా కృష్ణమూర్తి, సత్యం పాల్గొన్నారు.అంతకు ముందు %బఱయవ% అధ్యక్షుడిని ఆర్య వైశ్య మహాసభ కార్యాలయంలోని ఓల్డ్ బీట్ బజార్‌లో సత్కరించారు.

## నివాళి అర్పించిన డాక్టర్ వన్నాల వెంకట రమణ



వరంగల్ సిటీ నీలగిరి వార్త.

ఇల్లంద గ్రామ మాజీ వైస్ ఎంపీపీ మోడం కుమార స్వామి తండ్రి శ్రీ మోడం యాకయ్య గారు ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి చిత్రపటానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చిన లిరాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ వారి వెంట రాష్ట్ర బీజేపీ ఎస్సి మోర్చా అధ్యక్షులు కొండేటి శ్రీధర్ , ఉపాధ్యక్షులు బన్న ప్రభాకర్ , ఇల్లందా గ్రామ మాజీ సర్పంచ్ కుమారస్వామి స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## హనుమాన్ శోభాయాత్రను పరిశీలించిన వరంగల్ సిపీ



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

హనుమాన్ జయంతి పర్వదినం వేళ రంగశాయి పేట్ నుండి ప్రారంభమైన హనుమాన్ శోభాయాత్రకు సంబందించిన పోలీస్ బందోబస్త్ ఏర్పాట్లను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ క్షేత్ర స్థాయిలో పరిశీలన చేశారు. ఈ సందర్భంగా యాత్ర సజావుగా కొనసాగేందుకు తీసుకోవాల్సిన చర్యలపై పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులకు పలు సూచనలు చేయడంతో పాటు ట్రాఫిక్ సమస్యలు రాకుండా తీసుకోవాల్సిన చర్యలపై సీపీ ట్రాఫిక్ అధికారులకు వివరించారు.

## దళారులను నమ్మి రైతులు మోసపోవదు: ఎమ్మెల్యే పి. సంజీవ రెడ్డి



**నీలగిరి వార్త నారాయణఖేడ్ ఏప్రిల్ 12:**
దళారుల మాటలు నమ్మి రైతులు మోసపోవద్దని నారాయణఖేడ్ ఎమ్మెల్యే పి. సంజీవ రెడ్డి అన్నారు . శనివారం నారాయణఖేడ్ మండల పరిధిలోని సంజీవరావు పేట గ్రామంలో సన్న వడ్ల, దొడ్డు వడ్ల, కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు పండించిన వరి ధ్యానంను చివరి వరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు రైతుల కొరకు కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిందన్నారు వరి దొడ్డు వడ్ల మద్దతు ధర రూ. 2320, సన్న వడ్లకు రూ.2320లతో పాటు రూ.500 బోనస్ ఇవ్వడం జరుగుతుందన్నారు .ఈ కార్యక్రమంలో లో కాంగ్రెస్ నాయకులు రమేష్ చౌవాన్ ,మాజీ సర్పంచ్ కమ్మరి నర్సింలు,మాజీ మండల ఉపాధ్యాషులు మాణిక్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు సాయి లు,%ఖుజూఎ% వంశీకృష్ణ సీసీ అశోక్ గౌడ్ .వెంకట్.%జశ్ఘు% లు శ్రీనివాస్ .రాజు వి. ఒ సబ్యులు పాల్గొన్నారు. కృష్ణ, సి సి లు అశోక్ గౌడ్,వెంకట్ , శ్రీనివాస్, రాజు, తదితరులు పాల్గొన్నారు .

## "రక్తదానానికి యువకులు ఉపాధ్యాయులు ముందుకు రావాలి"



కామారెడ్డి జిల్లా రక్తదాతల సమూహ అధ్యక్షులు ఎం.డి జమీల్ అహ్మద్ గారు. "తాడ్వాయి మండల కేంద్రంలో ఈనెల 14వ తేదీ సోమవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తాడువాయిలో నిర్వహిస్తున్న మెగా రక్తదాన శిబిరంలో యువకులు, అంబేద్కర్ యువజన సంఘాలు, కళాశాల విద్యార్థులు, అన్ని మండలాల్లోని ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో ముందుకు వచ్చి రక్తదానం చేసి చిన్నారుల ప్రాణాలు కాపాడాలని కామారెడ్డి జిల్లా రక్తదాతల సమూహ అధ్యక్షులు ఎం.డి జమీల్ అహ్మద్ గారు విజ్ఞప్తి చేశారు". వేసవి కాలం కావడం వలన తల సేమియా చిన్నారులకు కావలసిన రక్తము దొరకపోవడంతో చిన్నారులు ఇబ్బందికి గురవుతున్నారని అంబేద్కర్ జయంతి రోజున ఇలాంటి సామాజిక కార్యక్రమాలు నిర్వహించడానికి ముందుకు వచ్చిన అంబేద్కర్ యువజన సంఘాలను, తాడువాయి మండల బాధ్యులకు, కృతజ్ఞతలు తెలియజేశారు. అంబేద్కర్ మహనీయుని పుట్టినరోజు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడానికి ముందుకు వచ్చిన తాడ్వాయి మండలంలోని అన్ని అంబేద్కర్ యువజన సంఘాలకు అభినందనలు తెలిపారు. రక్తదాత- ప్రాణదాత.

## మల్లాపూర్ అంగన్‌వాడీ కేంద్రంలో ఫోషణ పక్ష పక్వడ కార్యక్రమాలు



**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**
రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినీపల్లి మండలం మల్లాపూర్ అంగన్వాడి కేంద్రంలో బోయినపల్లి మండలం కొదురుపాక సెక్టర్ సూపర్వైజర్ శంకరమ్మ ఆధ్వర్యంలో ఘనంగా పోషణ మాస పక్వాడ కార్యక్రమం నిర్వహించారు ఈనెల 8 నుండి 22 తారీకు వరకు పోషణ మాస ఉత్సవాలు ఉంటాయని అందులో భాగంగానే పోషణ పదార్థాలు తీసుకోవాలని అని పరిశుభ్రత పైనా తల్లులకు అవగాహన కల్పించారు మరియు గర్భిణీ స్త్రీలకు బాలాంతలకు తీసుకునే పోషణహకారాల గురించి తెలిపారు అంగన్వాడి కేంద్రాలలో ప్రత్యేకమైన పోషణాకారాలు ఆహారం అందిస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమం లో మల్లాపూర్ అంగన్వాడి టీచర్ అరుంధతి ఆయాలు హెల్త్ సిబ్బంది సూపర్వైజర్లు ఉమా కళావతి ఏఎన్ఎం పుష్పలత సులోసన ఆశ వర్కర్ శారద గర్భిణీలు బాలింతలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో భారీ హనుమాన్ శోభాయాత్ర ర్యాలీ

**పాల్గొన్న మాజీ ఎంపీ బీబీ పాటిల్ , పైడి ఎల్లారెడ్డి**



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**
కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో భజరంగ్దళ విశ్వహిందు పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించే శ్రీ హనుమాన్ శోభాయాత్ర కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు డా%శ్రీ%ఎ పైడి ఎల్లారెడ్డి మాజీ ఎంపీ బీబీ పాటిల్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందువుల ఐక్యత మరింత అలాగే బలంగా ఉండాలని అలాగే ఈ శోభయాత్రలో పాల్గొన్న ప్రతి ఒక్కరు హనుమంతుడు యొక్క వానర సేన లాగా ధర్మం కోసం పనిచేయాలని వారు ఈ సందర్భంగా మాట్లాడడం అన్నారు.ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి బిజెపి రూరల్ అధ్యక్షులు నర్సింలు ,ఎల్లారెడ్డి బిజెపి పట్టణ అధ్యక్షులు రాజేష్ బజరంగ్దళ్ నాయకులు విశ్వహిందూ పరిషత్ నాయకులు సేవకులు కార్యకర్తలు బిజెపి నాయకులు కార్యకర్తలు కూడా పెద్దఎత్తున పాల్గొన్నారు.

# బాధితులకు చెక్కులను సకాలంలో ప్రోటోకాల్ ప్రకారం పంపిణీ చేయాలి

**. ఊర్లలో గల్లీ లీడర్లు కావాలని కుతూహలం...**
**.చెక్కుల విషయంలో జాప్యం చేస్తున్న అధికార పార్టీ**
**. అధికారంలో ఉన్నాం కదా అని నిరుపేద కుటుంబాలను ఇబ్బంది పెడితే ఊరుకోం**
**. భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్**



తమ్ముడు నీ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ వచ్చింది అమ్మ మీ కళ్యాణ లక్ష్మి చెక్ వచ్చింది అబ్బా నీ చెక్కుల కోసం నేను ఎంత కష్టపడ్డానో తెలుసా నేనే దగ్గర ఉండి మా వాళ్లే అని సార్ల తోటి చెప్పి నీ పని చేపించిన ఇగో చెక్కులు వచ్చినాయి తీసుకువచ్చి నేనే ఇస్తా అంటూ ఈ మధ్య గ్రామంలో అధికార పార్టీకి సంబంధించిన గ్రామ అధ్యక్షులు పార్టీ నాయకులు కార్యకర్తలు సీఎం రిలీఫ్ ఫండ్ కళ్యాణ లక్ష్మి చెక్కుల విషయంలో బాధితులకు ఫోన్ చేసి ఇబ్బందులకు గురి చేస్తున్న విషయం పై భారతీయ జనతా పార్టీకి చెందిన మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ మండలంలోని ప్రభుత్వ అధికారులను మందలిస్తు విలేకరుల సమావేశంలో మాట్లాడారు అనారోగ్య బారినపాడి హాస్పిటల్ కి వెళ్లి అప్పుల పాలైన నిరుపేద మధ్యతరగతి కుటుంబాలకు ఈ సీఎం రిలీఫ్ ఫండ్ వారి అప్పులు తీర్చుకొనుటంలో కొంత ఉరుట కలిగిస్తుంది ఇలా వచ్చిన చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా లేక ప్రభుత్వ మండల అధికారులు చేతుల మీదుగా బాధితులకు సకాలంలో అప్పగించడం జరుగుతుంది కానీ ఎల్కతుర్తి మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించిన బాధితుల చెక్కులు వచ్చినప్పటికీ అధికార పార్టీలోనీ గ్రామ అధ్యక్షులు పార్టీ నాయకులు గ్రామంలో గల్లీ లీడర్లు కావాలని కుతూహలంతో ఆ చెక్కులను అధికారంలో ఉన్నాం కదా అని ఆ చెక్కులను తీసుకుని వచ్చి వారి ఇంట్లో పెట్టుకుంటున్నారు బాధితులు ఇంకా చెక్కుల విషయంలో జాప్యం ఎందుకు జరుగుతుందో అని ప్రభుత్వ మండల అధికారులను సంప్రదించగా వారు మీ చెక్కులను పలానా వారు వచ్చి తీసుకువెళ్లారు ఇంకా మీకు ఇవ్వలేదా అని సమాధానం చెప్పి బాధితులను తిప్పించుకుంటున్నారు బాధితుడు ప్రభుత్వ మండల అధికారి నుండి చెక్కులు తీసుకువచ్చిన వారి గ్రామాలలోని ఇప్పుడు ఉన్న అధికార పార్టీ గ్రామ అధ్యక్షుడు నాయకులను అడగగా వారు నాకు ఈ రోజు పని ఉంది నేను రేపు ఇస్తా అంటూ చెక్కుల విషయంలో బాధితులకు కాలయాపన చేస్తున్నారు ..ఈ విధానాన్ని ఎమ్మెల్యే లేదా ప్రభుత్వ అధికారులు కాకుండా అధికార పార్టీ నాయకులు చెక్కుల పంపిణీ విషయంలో జాప్యం చేస్తున్న విషయాన్ని గమనించి తక్షణమే జిల్లా కలెక్టర్ ఈ చెక్కుల పంపిణీ విషయంలో విచారణలు చేపట్టి సకాలంలో బాధితులకు చెక్కులు అందేలా బాధ్యత తీసుకోవాలని లేని యెడల బాధితుల పక్షాన మా యొక్క తదుపరి కార్యాచరణ ఉంటుందని తెలియజేస్తున్నాం...

## భారతదేశ రాజ్యాంగాన్ని రక్షించుకోవాలి

**రామగుండం పట్టణ అధ్యక్షులు ఈదునూరి హరిప్రసాద్**




**నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి : ఏప్రిల్12:**
కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు రామగుండం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ ఆఫీసు నుండి పట్టణంలోని ప్రధాన వీధి వీధినా రామగుండం పట్టణ అధ్యక్షులు ఈదునూరి హరిప్రసాద్ ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా ర్యాలీగా బయలుదేరి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఈదునూరి హరిప్రసాద్ మాట్లాడుతూ అంబేద్కర్ చూపిన రాజ్యాంగాన్ని అనుసరిస్తూ భారతదేశ రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని ప్రతి పౌరునికి రాజ్యాంగ హక్కుల ప్రకారం స్వేచ్ఛ స్వతంత్రాలను హరించే విధంగా మతతత్వ పార్టీ అయినా భారతీయ జనతా పార్టీ కుట్రాలను ప్రజల తిప్పి కొట్టాలని లేనియెడల రాజ్యాంగం మనుగడ ప్రశ్నార్థకమవుతుందని ప్రజలకు నష్టం జరుగుతుంటే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకో పోదని ప్రజల పక్షాన నిలబడి పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇసంపల్లి అంజల్, నాయకులు మహమ్మద్ ఉస్మా షరీఫ్, ఎండి సలీం బేగ్,1,20,21,22బీ డివిజన్ల అధ్యక్షులు బొద్దుల శంకర్, ఎండి మోయిన్ (పప్పీ), ఎండి అఫ్సర్ (బుత్తుల్), సిరిశెట్టి సతీష్ గౌడ్, బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు సాదు రమేష్ పటేల్, నాయకులు బంధారపు బుగ్గ రాములు గౌడ్, ఓదెల రాజమౌళి పటేల్, సుధాగోని సతీష్ గౌడ్, పల్లికొండ రాజేష్, ఈదునూరి వెంకటస్వామి, నామాల కుమార్ పటేల్, కలవేణి చందు, కునారపు ప్రేమ్ కుమార్, ఎండి అత్తర్ పాషా, బట్టూరి ప్రణయ్, ఎండి ముక్తార్, ఎండి అంజత్, ఎండి లడ్డు బాయ్, ఎండి దస్తగిరి, ఎండి గౌస్ బాబా, సానకొండ లక్ష్మణ్, ఎండి వసీం అలీ, పందుల కృష్ణ, ఎండి వాజిద్, యాదండ్ల రాజేష్, దాముఖ సోను, అరుకుటి అంజి, ఎండి మాజీద్, ఎడ్ల రాజు, వెంకటమ్మ, శ్రీనివాస్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ సంజీవ రెడ్డి**



**నీలగిరి వార్త నారాయణఖేడ్ ఏప్రిల్ 12:**
నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణ పరిధిలోని ఆంధ్ర బ్యాంక్ వద్ద శ్రీ ఆంజనేయ స్వామి మరియు కొండాపూర్ హనుమాన్ ఆలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా స్వామివారి ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు . శనివారం నారాయణఖేడ్ మండల పరిధిలోని కొండాపూర్ హనుమాన్ మందిరంలో శ్రీ ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు అనంతరం ఆలయం వద్ద ఏర్పాటు చేసిన అన్నప్రసాదాలను భక్తుల కు అందించారు కాగా ఆలయంలో పూజలు చేసి మొక్కుబడులు చెల్లించారు అనంతరం ఆలయ అర్షకులు ఎమ్మెల్యే కు శాలువాలతో సన్మానించారు %వ% కార్యక్రమం లో మున్సిపల్ తాజా మాజీ వైస్ ఛైర్మన్ దారం శంకర్ వివేకానంద , అనంతం నర్సింలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు .



ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలో గల ఐదవ 5వార్డ్ గండిమసానిపేట్‌లో హనుమాన్ జయంతి సందర్భంగా ఆంజనేయ స్వామి వారికి సింధూరం సమర్పించి గణపతి పూజ నిర్వహించి అన్న వితరణ కార్యక్రమం చేసి మల్లయోదులకు కుస్తీ పోటీలు నిర్వహించడం జరిగింది అందులో గెలిచినవారికి కొబ్బరికాయలు కుస్తీ మొదలు కొని చివరగా 10,తులాల వెండి కడెం వరకు బహుకరించారు ఈ కార్యక్రమం లో గ్రామ యువకులు పెద్దలు పాల్గొన్నారు.

## పద్మశ్రీ గ్రహీత వనజీవి రామయ్య మృతి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త :**
పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి దరిపెల్లి రామయ్య శనివారం తెల్లవారు జామున గుండెపోటుతో మృతిచెందారు. దరిపల్లి రామయ్య స్వగ్రామం ఖమ్మం రూరల్ మండలంలోని ముత్తగూడెం అక్కడే ఐదవ తరగతి వరకు చదువుకు న్నారు. ఆ పాఠశాలలో ఉపాధ్యాయుడు చెప్పిన మొక్కలు పెంపకం పాఠాలు రామయ్యను బాగా ప్రభావితం చేశాయి.. ఆయన మరణం పట్ల తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.రామయ్య మరణం సమాజానికి తీరని లోటని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ప్రకృతి, పర్యావరణం లేనిదే మానవ మనుగడ లేదనే సిద్ధాంతాన్ని బలంగా నమ్మిన వ్యక్తి వనజీవి రామయ్య అని అన్నారు. ఆయన సూచించిన మార్గాలు నేటి యువతకు మార్గదర్శకం అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పర్యావరణ రక్షణ కోసం తన జీవితాన్ని అంకితం చేసిన వనజీవి రామయ్య ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నట్టు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

## పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలి



కేసుల పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాలను, మరియు రిసెప్షన్ రికార్డ్, రైటర్ రూమ్ పరిశీలించారు.ఎల్లారెడ్డి, తాడ్వాయి పోలీస్ స్టేషన్లు ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పి శ్రీ యం. రాజేష్ చంద్ర, ఐపిఎస్ తేది: 12.04.2025 నాడు కామారెడ్డి జిల్లాలోని ఎల్లారెడ్డి, తాడ్వాయి పోలీస్ స్టేషన్లు ను జిల్లా ఎస్పి శ్రీ రాజేష్ చంద్ర, ఐపిఎస్ గారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. మొదటగా జిల్లా ఎస్పీకి పూల మొక్క అందజేసి స్వాగతం పలికిన ఎల్లారెడ్డి డీఎస్పీ, సిఐ మరియు యస్ఐలు.
ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ నందు పిర్యాదుదారులతో ప్రవర్తించవలసిన తీరును సిబ్బందితో మాట్లాడి వివరించారు. బాధితుల పట్ల, ఫిర్యాదుదారుల పట్ల గౌరవంగా వ్యవహరించి సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఉండాలని తెలియజేశారు. నేరాల నియంత్రణ కోసం పెట్రోలింగ్ గస్తీ నిర్వహిస్తూ, అనుమానితులను పరిశీలిస్తూ ఉండాలని తెలియజేశారు.
ముఖ్యముగా ఈ రోజు ఎల్లారెడ్డి లో హనుమాన్ జయంతి ర్యాలీ ఉండడముతో ర్యాలీ నిర్వహించు రూట్ గురించి తెలుసుకొని తగు సూచనలు చేసినారు. పోలీస్ స్టేషన్ నందలి సి సి కేమెరాలను పరిశీలించి ఇంకా ఎక్కువ మొత్తంలో కేమెరాలను ఏర్పాటు చేయవలసిందిగా సూచించారు.
ఈ కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాస్ రావు, ఎల్లారెడ్డి సర్కిల్ ఇన్స్పెక్టర్ రవీంద్ర నాయక్ , సదాశివ నగర్ సిఐ సంతోష్ కుమార్, ఎల్లారెడ్డి ఎస్సై మహేష్, తాడ్వాయి ఎఎస్సై కొండల్ రెడ్డ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్



**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం ఎదురుగట్ల గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు ప్రభుత్వ విప్ కు ఆలయ కమిటి సభ్యులు అర్చకులు పూర్ణకుంభతో స్వాగతం పలికారు స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ మన ప్రాంతంలో ఎంతో పురాతన ఆలయం ఉండటం మన ప్రాంత ప్రజల అదృష్టం అన్నారు. ఆ స్వామి వారి దివ్య ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నారు అని తెలిపారు ఇచ్చుట ఎదురుగట్ల మాజీ సర్పంచ్ సోహినేని లహరి కరుణాకర్ వెంకటేశ్వర ఆలయ ట్రస్ట్ చైర్మన్ సభ్యులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డి, తాడ్వాయి పోలీస్ స్టేషన్లును ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పి

**జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర**





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**
తేది: 12.04.2025 నాడు కామారెడ్డి జిల్లాలోని ఎల్లారెడ్డి, తాడ్వాయి పోలీస్ స్టేషన్లు ను జిల్లా ఎస్పి రాజేష్ చంద్ర ఆకస్మికంగా తనిఖీ చేశారు. మొదటగా జిల్లా ఎస్పీకి పూల మొక్క అందజేసి స్వాగతం పలికిన ఎల్లారెడ్డి డీఎస్పీ, సిఐ మరియు ఎస్ఐ లు. ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ నందు పిర్యాదుదారులతో ప్రవర్తించవలసిన తీరును సిబ్బందితో మాట్లాడి వివరించారు. బాధితుల పట్ల, ఫిర్యాదుదారుల పట్ల గౌరవంగా వ్యవహరించి సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఉండాలని తెలియజేశారు. నేరాల నియంత్రణ కోసం పెట్రోలింగ్ గస్తీ నిర్వహిస్తూ, అనుమానితులను పరిశీలిస్తూ ఉండాలని తెలియజేశారు. ముఖ్యముగా ఈ రోజు ఎల్లారెడ్డి లో హనుమాన్ జయంతి ర్యాలీ ఉండడముతో ర్యాలీ నిర్వహించు రూట్ గురించి తెలుసుకొని తగు సూచనలు చేసినారు. పోలీస్ స్టేషన్ నందలి సి సి కెమెరాలను పరిశీలించి ఇంకా ఎక్కువ మొత్తం లో కేమెరాలను ఏర్పాటు చేయవలసిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాస్ రావు, ఎల్లారెడ్డి సర్కిల్ ఇన్స్పెక్టర్ రవీంద్ర నాయక్ , సదాశివ నగర్ సిఐ సంతోష్ కుమార్, ఎల్లారెడ్డి ఎస్సై మహేష్, తాడ్వాయి ఎఎస్సై కొండల్ రెడ్డి మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది

**- అన్నం పరబ్రహ్మ స్వరూపం**

**- మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్త్య విఠల్ నాయక్**



**తాండూరు/ ఏప్రిల్ 12:**
అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని తాండూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, వినాయక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి చైర్మన్ వర్త్య విఠల్ నాయక్ పేర్కొన్నారు. శనివారం పౌర్ణమి, హన్మాన్ జయంతి సందర్భంగా ఘాన్ గాపూర్ లో వెలిసిన శ్రీ దత్తా త్రేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రధానార్చకులు వేదమంత్రోచ్చారణలతో ఆశీర్వదించి మరెన్నో ఉత్తమ పదవులు చేపట్టాలని మనసారా ఆశీర్వదించి తీర్ధ ప్రసాదాలను అందజేసి ఘనంగా సన్మానించారు. పౌర్ణమి పురష్కరించు కొని ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్త్య విఠల్ నాయక్ మాట్లాడుతూ గత పదిసంవత్సరాలుగా పౌర్ణమి పురష్కరించుకొని అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదన్నారు. అన్నం పరబ్రహ్మ స్వరూపమన్నారు. ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ప్రతి నెల పౌర్ణమి రోజు శ్రీ దత్తాత్రేయ స్వామిని దర్శించుకో వడం జరుగుతుందని వెల్లడించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో ఆలయ పూజారులు భక్తులు పాల్గొన్నారు.

# జిల్లా ఆసుపత్రికి రూ 5లక్షలు ఆర్థిక సహాయం అందజేసిన సి సి ఐ ఫ్యాక్టరీ



**తాండూరు /ఏప్రిల్ 12 :**
జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి సిసిఐ ఫ్యాక్టరీ యాజమాన్యం రూ 5 లక్షలు ఆర్థిక సహాయం అందజేశారు. తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి విజ్ఞప్తి మేరకు సి ఎస్ ఆర్ ఫండ్ ద్వారా ప్రభుత్వ ఆస్పత్రికి రూ. 5లక్షల విలువ గల వైద్య పరికరాలు ( మానిటరింగ్ కిట్, ఈ సి జి , రిఫ్రిజరేటర్) తో పాటు మరికొన్ని పరికరాలను జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి చేతులమీదుగా సి సి ఐ సీఎండి సంజయ్ బంగ , జీఎం శరత్ కుమార్ , హెచ్ ఆర్ అమిత్రంజన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరిండెంట్ రవి శంకర్ ,ఆర్ఎంఓ ఆనంద్ , సి సి ఐ ఉద్యోగులు, డీసీసీబీ వైస్ చైర్మన్ రవి గౌడ్, తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి , నాయకులు పాల్గొన్నారు.

# బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షులుగా వల్లపు మాధవరావు నియామకం





**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ప్రతినిధి..**
జాతీయ బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య కార్యాలయం లో శేరిలింగంపల్లి నియోజక వర్గం కి చెందిన వల్లపు మాధవరావు కు శేరిలింగంపల్లి మండల బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షులు గా ఆర్ కృష్ణయ్య చేతుల మీదుగా నియామక పత్రం ను అందజేశారు. ఆర్ కృష్ణయ్య ఈ సందర్భంగా మాట్లాడతూ. సుదీర్ఘ కాలం నుండి పోరాటాలు చేసి విద్యా, వైద్యం, ఉపాధి రంగాలలో అవకాశాల కోసం అవిశ్రాంతంగా పోరాటం చేసి మన హక్కులను సాధించుకున్న . మనం ఇప్పుడు అదే స్ఫూర్తి తో రాజకీయంగా చట్ట సభలో మన జనాబా దామాషా ప్రకారము అవకాశాల కోసం సంఘటిత మై కలసికట్టుగా పనిచేయాలని తెలిపారు. యువకుడు మాధవరావు శేరిలింగంపల్లి మండలం లో బిసి లను సమన్వయపరచి అవగాహన కల్పించి బిసి ల మధ్య ఐక్యత కోసం పనిచేయాలని తెలిపారు. అనంతరం మాధవ రావు మాట్లాడుతూ నాకు అవకాశం కల్పించిన జాతీయ బి.సి సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఒంగూరు. శ్రీనివాస్ యాదవ్, భేరి రాంచందర్ యాదవ్, ఆర్.కె సాయన్న, బొమ్మ కంటి సందీప్ కుమార్, యం.డి గౌస్ ఖాన్, ఎస్ ప్రసాద్, టి శ్రీనివాస్, టి. ఏడుకొండలు, జే. రవి, జల్లే విజయ్ కుమార్ నాయకులు, బండి రామకృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నాలుగో తరగతి పరీక్షల్లో ఆసక్తికర సమాధానం రాసిన విద్యార్థిని..




**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**
రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలంలోని ఓ పాఠశాలలో 4వ తరగతి విద్యార్థిని ఆంగ్లంలో అడిగిన ప్రశ్నకు సమాధానం చాలా ఆసక్తిగా రాసింది. ఇంగ్లీష్ ప్రశ్నాపత్రంలో 'మీ అమ్మకు నచ్చినది నచ్చని వాటి గురించి రాయండి' అని అడిగారు. ఆ విద్యార్థి సమాధానం అమ్మకు నానమ్మ, తాతయ్య నచ్చరని విద్యార్థిని సమాధానం రాయడంతో ఆ ఉపాధ్యాయుడు ఆశ్చర్యపోయారు నేటికాలంలో ఇంట్లో కోడళ్ళకు అత్తమామల పట్ల ప్రేమ ఏ విధంగా ఉందో విద్యార్థి సమాధానంతో అర్థమవుతుందని పలువురు చర్చించు కుంటున్నాడు.

# జాతీయస్థాయి ఒలంపియాడ్‌లో రాణించిన శ్రీ చైతన్య విద్యార్థులు

**-బహుమతులు అందజేసిన తాండూరు డిఎస్పి బాలకృష్ణారెడ్డి**

**-శుభాకాంక్షలు తెలిపిన శ్రీ చైతన్య పాఠశాలల చైర్మన్ శ్రీధర్ ,ప్రిన్సిపాల్ మదర్, డైరెక్టర్ శ్రీవిద్య**



**తాండూరు /ఏప్రిల్ 12 :**
తాండూరు పట్టణంలోని పాత కుంటలో గల శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు ఇండియన్ నేషనల్ ఒలంపియాడ్ పరీక్షల యందు ప్రతిభ కనబరిచారు. జాతీయస్థాయిలో ప్రథమ, ద్వితీయ తృతీయ బహుమతులతోపాటు కన్సోలేషన్ బహుమతులు గోల్డ్ మెడల్స్, సర్టిఫికెట్స్ దాదాపు 175 మంది సాధించగా వారిని స్థానిక డిఎస్పి బాలకృష్ణారెడ్డి అభినందనలు తెలియజేసి బహుమతులు అందజేశారు. శనివారం శ్రీ చైతన్య పాఠశాలను డి ఎస్ పి సందర్శించి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి మాట్లాడుతూ విద్య యొక్క ప్రమాణాలు విపరీతంగా



పెరుగుతున్న ఈ రోజుల్లో విద్యార్థులు ఈ స్థాయిలో కష్టపడి జాతీయస్థాయిలో లాప్ ట్యాప్ , ట్యాబ్ లు మరెన్నో బహుమతులు గెలుచుకోవడం ప్రశంసించదగ్గ విషయమని విద్యార్థులు ఇష్టపడి చదివితే జీవితంలో అనుకున్నది సాధించవచ్చునని తెలియజేశారు . ప్రతి విద్యార్థి కష్టపడి చదివి మీ తల్లిదండ్రులకు పాఠశాలకు జన్మనిచ్చిన నేలకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.
జాతీయ స్థాయి ఒలంపియాడ్ పరీక్షల్లో అర్థమెటిక్, మ్యాథ్స్, సైన్స్, ఇంగ్లీష్ సోషల్ విభాగాలలో పరీక్షలు రాయగా 175 మంది ఎంపికయ్యారు. ఇందులో సాహూ శ్రీ సాహితి ఎనిమిదవ తరగతి విద్యార్థిని గ్రాండ్ ప్రైజ్ లాప్ టాప్ ను గెలుచుకోగా ,జె సంహిత నాలుగవ తరగతి విద్యార్థిని మొదటి బహుమతిగా ట్యాబ్ ను గెలుచుకున్నారు. విద్యార్థులను ఉపాధ్యాయులను పాఠశాల చైర్మన్ శ్రీధర్, ప్రిన్సిపాల్ మదర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏటీఎం వెంకట్, స్టేట్ అకాడమిక్ స్టేట్ కోఆర్డినేటర్ సురేష్, జోనల్ కోఆర్డినేటర్లు వీరస్వామి, తులసి, ఆఫ్రిన్, భాగ్యశ్రీ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. పాఠశాల డీన్ విజయ్, సి బ్యాచ్ ఇంచార్జ్ ఇర్ఫాన, ప్రైమరీ ఇంచార్జ్ పూజ, ప్రీ ప్రైమరీ ఇన్చార్జ్ అనిత, ఏవో మురళీ మనోహర్ రెడ్డి, కీర్తి, సవిత,విజయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# బి.సి ఆరాధ్య దైవం : కృష్ణయ్యను అవార్డుల ఫంక్షన్‌కు ఆహ్వానించిన బేరి రాంచందర్ యాదవ్

**శేరిలింగంపల్లి, నీలగిరి వార్త ప్రతినిధి**
రాజ్యసభ సభ్యులు బీసీ నినాదంతో ఉమ్మడి రాష్ట్రాలకు వెలుగు వెలిగించిన ఆర్ కృష్ణ ను తేదీ 13 ఏప్రిల్ 20 25 బషీర్బాగ్ క్లబ్లో బీసీ ఆరాధ్య దైవం ఆర్ కృష్ణయ్య ను బిందెశ్వర్ ప్రసాద్ మండల్ అవార్డుల ఫంక్షన్ సమావేశానికి బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బేరి రామచంద్ర యాదవ్. ఆహ్వానించారు
తేదీ 13 ఏప్రిల్ 2025 బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో నిజాం కాలేజ్ కి ఎదురుగా బీపీ మండల్ అవార్డ్స్ ను ప్రధానం చేసే ముఖ్య కార్యక్రమం యాదవ రాజ్యాధికారం సాధన సమితి మరియు బిసి ఐక్యవేదిక ఆధ్వర్యంలో మండల్ అవార్డ్స్ ను ప్రధాన చేసే కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా తెలుగు రెండు రాష్ట్రాల ఉద్యమ నాయకుడు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణ అన్నను అవార్డు ఫంక్షన్స్‌కు సాదరంగా గౌరవప్రదంగా ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంలో బేరి రామచంద్ర యాదవ్ ఆర్ కృష్ణ అన్నను ఆహ్వానిస్తూ తమరి అను చరగణం కార్యకర్తలు అభిమానులను తీసుకొని వచ్చి అవార్డ్స్ ఫంక్షన్ సమావేశం జయప్రదం చేయాలని కోరడం జరిగింది ఆర్ కృష్ణన్న కూడా హామీ ఇస్తూ నేను నా అభిమానుల తో పాటు వచ్చి విజయవంతం చేస్తానని బేరి రామచంద్ర యాదవ్ గారిని హామీ ఇవ్వడం జరిగింది. బీసీ ఆరాధ్య దైవం బీపీ మండల్ బీహార్ ముఖ్యమంత్రి యే కాకుండా బీసీలకు సంక్షేమ పథంగా మరియు సామాజిక న్యాయం అభివృద్ధికోసం వీపీ సింగ్ ప్రభుత్వానికి 40 సిఫార్సులను నివేదించడం గొప్ప విశేషం అందులో భాగంగా మూడు సిఫార్సులను ఇంప్లిమెంట్ కూడా చేయడం జరిగింది



మేమెంతో మాకు అంత మన ఓటు మనం వేసుకుంటే ప్రభుత్వ లెక్కల ప్రకారమైన బీసీలు 50% ఉన్నారు అధికారం మనదే. కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వం వాగ్దానం మేరకు 42% స్థానిక ఎన్నికలు మున్సిపల్ జిహెచ్ఎంసి అన్నింట రిజర్వేషన్ కల్పించాలని బేరి రామచంద్ర యాదవ్ ప్రభుత్వాలకు డిమాండ్ చేయడం జరిగింది.
ఆర్ కృష్ణన్న ఆహ్వాన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఐక్యవేదిక బేరి రామచంద్ర యాదవ్ తో పాటు బీసీ సీనియర్ నాయకులు తెలంగాణ రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు ఒంగూరు శ్రీనివాస్ యాదవ్ బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ శేరి లింగంపల్లి సంయుక్త కార్యదర్శి సత్యనారాయణ యాదవ్, రామకృష్ణ గౌడ్ మాధవరావు విజయ్ మధు కోటేశ్వరరావు కృష్ణ ఈశ్వర్ నరేష్ పెద్దలు అభిమానులు కార్యకర్తలు పాల్గొని ఆర్ కృష్ణ అన్నను ఆహ్వానించడం జరిగింది.

# కేసీఆర్ పోరాట స్పూర్తితో విద్యార్థులు ముందుండి కొట్లాడారు

**గులాబీ జెండే.. తెలంగాణకు అండ**

**శేరిలింగంపల్లి బీఆర్ఎస్వీ పోస్టర్ ను విడుదల చేసిన రవీందర్ యాదవ్**

**రజతోత్సవ సభను విజయవంతం చేయండి**

**ఈ నెల 27న వరంగల్ లో పెద్ద ఎత్తున సభ**

**విద్యార్థులు భారీ సంఖ్యలో తరలి రావాలని పిలుపు**

**తెలంగాణను అభివృద్ధి చేసన ఘనత కేసీఆర్ ది**

**భారాస పార్టీనే తెలంగాణకు ఎల్లప్పుడూ రక్ష - రవీందర్ యాదవ్**



**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ప్రతినిధి**
భారత రాష్ట్ర సమితి పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని భారాస సీనియర్ లీడర్, శేరిలింగంపల్లి యువనేత రవీందర్ యాదవ్ పిలుపునిచ్చారు. పెద్ద సంఖ్యలో శేరిలింగంపల్లి నుంచి తరలి రావాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో శేరిలింగంపల్లికి ప్రత్యేక స్థానం ఉందన్నారు. శనివారం తన కార్యాలయంలో బీఆర్ఎస్వీ శేరిలింగంపల్లి నియోజవర్గంకు సంబంధించి విద్యార్థులు రూపొందించిన పోస్టర్ ను వారితో కలిసి రవీందర్ యాదవ్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలకు కొండంత అండ గులాబీ జెండా అని తెలిపారు. ఈ నెల 27న వరంగల్ లోని ఎల్కతుర్తి వద్ద పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న రజతోత్సవ సభకు విద్యార్థులు కూడా భారీ సంఖ్యలో తరలి రావాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో విద్యార్థులు ప్రధాన పాత్ర పోషించారన్నారు. భారాస అధినేత కేసీఆర్ చేపట్టిన నిరాహారా దీక్ష స్ఫూర్తితో విద్యార్థులు ఉద్యమిస్తే పోరాటం మరో స్థాయికి చేరుకుందున్నారు. నాడు ఇద్దరు ఎంపీలతో కేసీఆర్ తెలంగాణ సాధించుకు వచ్చారని కొనియాడారు. కొత్తగా ఏర్పాటు అయిన తెలంగాణ ఆగం కాకుండా కేసీఆర్ నిరంతరం శ్రమించారని చెప్పారు. తెలంగాణను అభివృద్ధి చేసిన చరిత్ర కేసీఆర్ దేనని, దాన్ని పాడు చేసే ఆలోచనతో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. రజతోత్సవ సభను శేరిలింగంపల్లిలోని ప్రతి ఒక్కరు పెద్ద ఎత్తున తరలి రావాలని ప్రత్యేకంగా కోరారు. ఈ కార్యక్రమంలో రవీందర్ యాదవ్ తో బి ఆర్ ఎస్ యువజన నాయకులు గణేష్ రెడ్డి విద్యార్థి నాయకులు రాజు యాములవలస, మియాపూర్ రాజు, ముజీబ్ ,కోటి, రమణ ,రోహిత్, జస్వంత్ ,తాతాజీ, భార్గవ్ పాటుగా పలువురు బీఆర్ఎస్వీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫార్ బాయిల్డ్ రైస్ మిల్ ఐ ఎన్ టి యు సి డ్రైవర్స్ గేట్ సమావేశం



**సమావేశంలో పాల్గొన్న నియోజకవర్గ అధ్యక్షుడు బెల్లంకొండ గురవయ్య**

**నీలగిరి వార్త, హుజూర్ నగర్**
సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని మిర్యాలగూడ రోడ్ లో గల ఫార్ బాయిల్డ్ రైస్ మిల్ల్ డ్రైవర్స్ యూనియన్ (ఐ ఎన్ టి యు సి అనుబంధ) సంఘం అధ్యక్షుడు సలిగంటి జానయ్య అధ్వర్యంలో గెట్ మీటింగ్ శనివారం జరిగింది.
ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఐ ఎన్ టి యు సి హుజూర్ నగర్ నియోజకవర్గ అధ్యక్షుడు బెల్లంకొండ గురవయ్య మాట్లాడుతూ ఫార్ బాయిల్డ్ రైస్ మిల్ డ్రైవర్స్ సోదరులు హక్కులతో పాటు బాధ్యతలు కూడా గుర్తుంచుకోవాలని అన్నారు.రైస్ మిల్ యాజమాన్యంతో నూతన అగ్రిమెంట్ కుదిరిన సందర్భంగా పాత అగ్రిమెంట్ స్థానంలో కొత్త అగ్రిమెంట్ చేర్చాల్సిన అంశాలపై చర్చించామని అన్నారు. పారిశ్రామికాభివృద్ధి కోరకు కార్మిక వర్గం పాటుపడాలని,హక్కుల కోసం పోరాటం కొనసాగిస్తామని గురవయ్య అన్నారు.
ఈకార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి అనుబంధ ఫార్ బాయిల్డ్ రైస్ మిల్ డ్రైవర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి మేకపోతుల వీరబాబు,కాకిలేటి సుబ్బారావు,సోమగాని బాలక్రిష్ణ, అమరబోయిన ప్రసాద్,మోదాల సీతారాములు,గుండెబోయిన శ్రీను,గడ్డం నాగరాజు,చల్లా శ్రీను,కారింగుల అంజి, మీసాల నరేష్,ముత్యాల వీరయ్య,గోపి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# పోట్లి మహారాజ్, నగరేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ లుగా ప్రసాద్ గౌడ్, సతీష్ కుమార్లు

**- నియామక పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి**





**తాండూరు / ఏప్రిల్ 12 :**
తాండూరు లోని పోట్లి మహారాజ్, నగరేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ లుగా ప్రసాద్ గౌడ్, సతీష్ కుమార్ లను నియమించారు.
తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేశారు.
తాండూరు పట్టణంలోని పోట్లి మహారాజ్ దేవాలయ చైర్మన్ గా ఎస్. ప్రసాద్ గౌడ్ ,కమిటీ సభ్యులకు అదేవిదంగా శ్రీ నగరేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ గా డి. సతీష్ కుమార్, కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియామక పత్రాలను అందించారు. ఈ కార్యక్రమం లో తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి, తదితరులు పాలొగొన్నారు.

# వైభవముగా జరిగిన శ్రీ హనుమత్ విజయోత్సవ పూజాకార్యక్రమము





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**
కామారెడ్డి పట్టణము పశ్చిమ హౌసింగ్ బోర్డ్ కాలనీ(శివపురము)లో గల శ్రీ సంకష్టహర మహాగణపతి క్షేత్రములో కొలువుదీరిన శ్రీ పంచముఖ వీరాంజనేయస్వామి వారికి మరియు భక్తాంజనే యమూర్తికి హనుమత్ విజయోత్సవమును పురస్కరించుకొని శనివారము రోజున ఉదయము 9 గంటల నుండి నుండి మధ్యాహ్నము 2 గంటల వరకు మన్యుసూక్త పూర్వక అష్టోత్తర శత ఫలపంచామృత కలశాభిషేకము సింధూర పూజ భక్తులచేత సామూహిక హనుమాన్ చాలీసా పారాయణము తదనంతరము తీర్థప్రసాద వితరణ జరిగాయి. ఈ కార్యక్రమములో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ పంచముఖ వీరాంజనేయ స్వామి వారిని దర్శించి అనుగ్రహాశీస్సులు పొందారనీ యజ్ఞం సంపత్కుమార శర్మ (ప్రధానార్చకులు)సుతారి అంజయ్య (అధ్యక్షులు) బొంబోతుల రవీందర్ గౌడ్ (ప్రధాన కార్యదర్శి), బెల్దె విశ్వనాథం (కోశాధికారి), మరియు కార్యవర్గ సభ్యులు తెలియజేశారు.

# కామారెడ్డిలో ఘనంగా హనుమాన్ శోభాయాత్ర





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**
విశ్వ హిందూ పరిషత్, భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో కామారెడ్డి పట్టణంలో వీర హనుమాన్ విజయ శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. శనివారం సాయంత్రం పట్టణంలోని కోడూరు హనుమాన్ ఆలయం నుంచి యాత్ర ప్రారంభమైంది. భారీ హనుమాన్ విగ్రహంతో రైల్వే కమాన్, నిజాంసాగర్ చౌరస్తా, విద్యానగర్ సాయిబాబా ఆలయం, మున్సిపల్ కార్యాలయం, కొత్త బస్టాండ్, నిజాంసాగర్ చౌరస్తా మీదుగా ధర్మశాల, పాంచ్ రాస్తా నుంచి తిరిగి కోడూరు హనుమాన్ ఆలయం వరకు విజయయాత్ర కొనసాగింది. శోభాయాత్ర సందర్భంగా పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు.

# సూర్యాపేట జిల్లా ప్రజలకు అందుబాటులో సోనోవిజన్ షోరూం



నీలగిరి వార్త, సూర్యాపేట:-
సూర్యాపేట జిల్లా ప్రజలకు అందుబాటులో కుడకుడ రోడ్డులో నూతనంగా 72 వ సోనోవిజన్ షోరూంను సోనోవిజన్ ఫౌండర్ అండ్ చైర్మన్ పొట్లూరి జనార్ధన మూర్తి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సోనోవిజన్ మేనేజింగ్ పార్టనర్ పి.భాస్కర మూర్తి మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా కేంద్రంలో సోనోవిజన్ షోరూం ప్రారంభం సందర్భంగా అన్ని కంపెనీల ఏసీలు, ఎయిర్ కూలర్స్, రిఫ్రిజిరేటర్స్, ఎల్ఈడి టీవీలు, మొబైల్స్, లాప్ టాప్స్, వాషింగ్ మిషన్స్, కిచెన్ అప్లయెన్సెస్ ను తక్కువ ధరలలో అందించనున్నట్లు తెలిపారు. జీరో ఫైనాన్స్ తో పాటు ఆకర్షణీయమైన క్యాష్ బ్యాక్ ఆఫర్లను అందిస్తున్నట్లు తెలిపారు. క్వాలిటీ గల ప్రొడక్ట్స్ ను అందరి కంటే తక్కువ ధరలలో ఉత్తమమైన క్యాష్ బ్యాక్ ఆఫర్లు తమ షోరూమ్ నందు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. నమ్మకమైన ఆఫ్టర్ సేల్స్ సర్వీస్ ను అందిస్తున్నామని అన్నారు. తమ షోరూంలో లభించే ఎలక్ట్రానిక్ వస్తు సేవలను సూర్యాపేట పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, షోరూం భవన యజమాని భావ్ సింగ్, అన్ని ప్రముఖ కంపెనీల మేనేజర్స్, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, షోరూం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దేవరకొండలో హనుమాన్ జయంతి వేడుకలు



హనుమాన్ జన్మదినాన్ని పురస్కరించుకొని దేవరకొండ పట్టణంలో విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో శనివారం వీర హనుమాన్ విజయాత్ర ఘనంగా జరిగింది స్థానిక నందీశ్వర్ నగర్ శివాలయం నుండి యాత్ర ప్రారంభమై పట్టణ పురవీధుల గుండా నృత్యాలతో భజనలతో సంకీర్తనలతో అత్యంతం భక్తి పారవశంతో భజనలు చేస్తూ యాత్ర కొనసాగింది. జైశ్రీరామ్ జై జై శ్రీరామ్ అంటూ ఆరాధ్య దైవం శ్రీరాముని కొలుస్తూ నిర్వహించారు. శ్రీశ్రీశ్రీ ఆదిత్య పరాశ్రీ గురువు ముఖ్యఅతిథిగా విచ్చేసి భక్తులను ఉద్దేశించి మాట్లాడారు. శ్రీరాముని యొక్క చరిత్రను వివరించారు. ఈ కార్యక్రమంలో హిందూ బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధిహామీ కూలీలతోసమస్యలు అడిగి తెలుసుకుంటున్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు

## కూలీలందరికీ ఉపాధిహామీ పనులు కల్పించాలి



మునగాల, ప్రతినిధి నీలగిరి వార్త: ఏప్రిల్ 12
మునగాల:జాతీయ గ్రామీణ ఉపాధి పథకం కింద క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న కూలీలందరికీ పనులు కల్పించాలని వ్యవసాయకార్మిక సంఘం జిల్లాఅధ్యక్షులు ములకలపల్లి రాములు డిమాండ్ చేశారు ,శనివారం ఆయన మునగాల మండల కేంద్రంలో ఉపాధి హామీ పని ప్రదేశాన్ని సందర్శించి కూలీలతో మాట్లాడుతూ,వ్యవసాయంలో యంత్రాలు వచ్చిన తర్వాత కూలీలకు పనులు దొరక వలసలు పోతున్నారని వలసల నివారణ కోసం యుద్ధ ప్రాతిపదికన ఉపాధి హామీ పనులు వెంటనే ప్రారంభించి కూలీలకు పనులు కల్పించాలని ఆయన అన్నారు ఉపాధి హామీ చట్టంలో వంద రోజులు కాకుండా సంవత్సరానికి 200 రోజులు పనులు కల్పించాలని, రోజు 600 కూలి ఇవ్వాలని డిమాండ్ చేశారు, ఉపాధి హామీ చట్టంలో పొందుపరిచిన అంశాలు నేటికీ అమలు జరగట్లేదని చట్టంలో ఉన్న అంశాలన్నీ అమలుకు ప్రభుత్వం పూనుకోవాలని ఆయన అన్నారు, పని ప్రదేశంలో టెంటు,మంచినీటి సౌకర్యం,పారలు,గడ్డపారలు, అందజేయాలనిఆయనడిమాండ్ చేశారు,ఈకార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సోమపంగు జానయ్య, అరె రామకృష్ణారెడ్డి, కిన్నెర వెంకన్న,వెంకటయ్య, ఉపాధి మెట్లు తదితరులు పాల్గొన్నారు.

# న్యూ లక్ష్మీపురంలో పోషణ పక్వాడ కార్యక్రమం





ముదిగొండ, నీలగిరి వార్త ఏప్రిల్ 12.
ముదిగొండ మండలంలోని న్యూ లక్ష్మీపురం అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పోషన్ ట్రాకర్ లబ్ధిదారుల మాడ్యూల్‌ను పరిచయం చేసి, గర్భిణులు, పాలిచ్చే తల్లులు, కౌమార బాలికలు, సంరక్షకులతో సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం హ్యాండ్స్ ఆన్ డెమో కార్యక్రమం నిర్వహించి తగిన సూచనలు ఇచ్చారు.ఇక చిన్న పిల్లల ఆరోగ్య పరిరక్షణ కోసం టీకా కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిరుమర్రి సెక్టార్ సూపర్వైజర్ గోపమ్మ, పీహెచ్ఎన్ రాణి, ఏఎన్ఎం రత్న కుమారి, అంగన్వాడీ టీచర్లు షహనాజ్, శోభ, ఆశా కార్యకర్త జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# శ్రామిక వర్గ రాజ్యస్థాపనే లక్ష్యం: జాన్ వెస్లీ

**సిపిఐ(ఎం)రాష్ట్ర కార్యదర్శి**
**సామాజిక న్యాయ పోరాటాలు బలోపేతం...**
**ప్రభుత్వ రంగ రిజర్వేషన్లు కాపాడాలి...**
**కులగణన దేశవ్యాప్తంగా చేపట్టాలి..**
**హెచ్ యు సి,ఫార్మా,రామోజీ భూములపై ముఖ్యమంత్రి స్పందించాలి**



నీలగిరి వార్త, సూర్యాపేట:-
దేశంలో శ్రామిక వర్గ రాజ్య స్థాపనే లక్ష్యంగా సిపిఎం పార్టీ పనిచేస్తుందని, సామాజిక న్యాయ పోరాటాలు బలోపేతం చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 11 నుండి 14 వరకు క్షేత్రస్థాయి వరకు సామాజిక అధ్యయన యాత్రలు చేపడుతున్నామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. శనివారం పట్టణంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుండి మత,కుల ఘర్షణలు,మహిళలపై దాడులు పెచ్చరిల్లిపోయాయన్నారు. రాజ్యాంగాన్ని మార్చాలని, మనువాద, కార్పొరేట్ విధానాలను అనుకూలంగా బిజెపి పనిచేస్తుందని విమర్శించారు. జ్యోతిరావు పూలే 199వ జయంతి నుండి ఈ నెల 14 అంబేద్కర్ వర్ధంతి వరకు పార్టీ ఆధ్వర్యంలో గ్రామీణ స్థాయిలో అధ్యయన యాత్రలు చేస్తున్నామన్నారు. దేశవ్యాప్తంగా కులగణ న చేపట్టాలన్నారు. రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు చేసి అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిన దానిపై కేంద్రం పెదవి ఇప్ప డం లేదన్నారు.రాష్ట్రంలో ఉన్న కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డిలు ఇక్కడ ఒక మాట, అక్కడ ఒక మాట మాట్లాడుతున్నారని విమర్శించారు. గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి ప్రజలపై పెను బారాలు మోపారన్నారు. గ్యాస్ ధరల వల్ల 7300 కోట్ల భారం, పెట్రోల్ ,డీజిల్ వల్ల 73 వేల కోట్ల భారం ప్రజలపై పడిందన్నారు. పెంచిన ధరలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఎల్ఐసి, టెలికం, విశాఖ ఉక్కు వంటి అనేక ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయాలని చూస్తుంద న్నారు. ప్రభుత్వ రంగంలో రిజర్వేషన్లను నిరుపయోగంగా మారిపోతున్నా యని, వాటిని కాపాడుకోవాలన్నారు. ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఒక్క రైల్వేలోనే 10 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని వాటిని బర్తీ చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని అధికారులకు వచ్చి నేటికీ అమలకు నోచుకోలేదన్నారు. హైదరాబాద్ సెంటర్ యూనివర్సిటీ భూములు విషయంలో బిజెపి ఎంపీల పాత్ర ఉందని వార్తలు వస్తున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం దానిపై స్పష్టత ఇవ్వాలన్నారు. జిల్లాఫార్మా భూములకు సంబంధించి రైతులకు ఇచ్చిన హామీలు ప్రతి రైతుకు 120 కుంటల భూమి,ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చారని హామీని, 2013 చట్ట ప్రకారం నష్టపరిహారం అందించిన తర్వాతే ముందుకు పోవాలని సూచిం చారు. హెచ్ యు సి,ఫార్మా, రామోజీ భూముల విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించాలని డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశానికి ముందు మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ తో పాటు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగన్న, మల్లు లక్ష్మిలు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లు లక్ష్మి, మల్లు నాగార్జున రెడ్డి, కొలిశెట్టి యాదగిరి రావు, నాగారపు పాండు, చెరుకు ఏకలక్ష్మి, కోట రమేష్, పల్లె వెంకటరెడ్డి, ధనియాకుల శ్రీకాంత్ వర్మ , పులుసు సత్యం, వట్టెపు సైదులు, పోషణ బో యిన హుస్సేన్, వజ్జె శ్రీను, యాదగిరి, చినపంగి నరసయ్య, నెమ్మాది శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వవైద్యశాల నూతనభవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

**సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యేపద్మావతి**
**గ్రామీణ ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు కృషి. ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి**





మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త: ఏప్రిల్ 12
మునగాల:గ్రామీణ ప్రాంతంలోని పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వారికి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందని కోదాడ శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు, శనివారం మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన 15వ ఆర్థిక సంఘం నిధులు ఒక కోటి 56 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవనాన్ని ఆమె ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో జనాభా పెరుగుదలకు అనుగుణంగా వ్యాపిస్తున్న వివిధ రకాల వ్యాధుల నిర్మూలించేందుకు వైద్య సదుపాయాలు అందించేందుకు అనుగుణంగా ఈ నూతన భవనాన్ని నిర్మాణం చేయడం జరిగిందని ఆమె తెలిపారు, ప్రతి ఒక్కరూ విధిగా వైద్యశాల నందు సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించుకుని తమ యొక్క వ్యక్తిగత వివరాలను నమోదు చేసుకోవాలని ఆమె సూచించారు, వైద్యశాల నందు కావలసిన మౌలిక వసతులు ఏర్పాటుకు చేస్తానని, ప్రస్తుత పరిస్థితుల్లో క్యాన్సర్ ప్రమాదకారిగా తయారైందని ప్రతి ఒక్కరు క్యాన్సర్ ప్రాథమిక నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని, ముఖ్యంగా మహిళల్లో గర్భకోశ క్యాన్సర్ పట్ల అప్రమత్తంగా ఉండాలనిఆమె సూచించారు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ఉత్తంకుమార్ రెడ్డిల సహకారంతో నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలకు అన్ని రకాల వైద్య సదుపాయాలు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని, జాతీయ రహదారి వెంటఎంతో చారిత్రక నేపథ్యం ఉన్న ఈ వైద్యశాల నందు భవిష్యత్తులో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ట్రమా కేర్ సెంటర్ ఏర్పాటుకు సైతం కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో జిల్లావైద్య ఆరోగ్య శాఖ అధికారి కోటాచలం, ఆర్డీవో సూర్యనారాయణ, తహసిల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, డాక్టర్లు రవీందర్, పుష్పలత, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొలిశెట్టి బుచ్చి పాపయ్య,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు, మండల కాంగ్రెస్ పార్టీనాయకులు నల్లపాటి శ్రీనివాస్, ఎలక నరేందర్ రెడ్డి, బిందు, ఉప్పుల జానకి రెడ్డి రజిత, వేనేపల్లి వీరబాబు, కే సామెల్, కాసర్ల శ్రీను కల్పన, గంధం సైదులు, మునగాలపంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ మరియు వైద్యశాల సిబ్బందితదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ టీచర్ల పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదు

**తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షు లు సాగర్**



ఖమ్మం ప్రతినిధి నీలగిరి వార్త ఏప్రిల్ 12.
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 11,500 పాఠశాలల్లో సుమారుగా 3 లక్షల 50 వేల మంది ప్రైవేటు టీచర్లు పనిచేయుచున్నారు వారిలో అత్యధికంగా టీచర్ ట్రైనింగ్ బీఈడీ లేదా డి ఈ డి పూర్తి చేసి టెట్ క్వాలిఫై అయిన వారే ఉన్నారు అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు తరచుగా ప్రైవేటు ఉపాధ్యాయుల విద్యార్హతలపై అవమానకర రీతిలో వ్యాఖ్యలు చేస్తున్నారు దీనివలన అర్హత అనుభవం కలిగిన ఉపాధ్యాయుల మనోభావాలు దెబ్బతింటున్నాయి కావున ఈ విషయమై ముఖ్యమంత్రి సమీక్ష చేసి ప్రైవేటు ఉపాధ్యాయుల విద్యార్హతలు పాఠశాల ల నుండి సేకరించాలని వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని ప్రభుత్వ పాఠశాలలో కంటే ప్రైవేట్ పాఠశాలల్లో అత్యధిక ఉత్తీర్ణత సాధించటం మరియు ఎక్కువ సంఖ్య లో విద్యార్థులు విద్యానందించడం ద్వారా ప్రైవేట్ పాఠశాలల నాణ్యత ఉపాధ్యాయుల అర్హత ఏంటో గమనించవచ్చు అని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షు లు సాగర్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు తమకు ముఖ్యమంత్రి గారిపై ఎంతో గౌరవం ఉందని అలాగే రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 50 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయడం డీఎస్సీ నియామకాలు చేపట్టడం వంటి విషయాల్లో ముఖ్యమంత్రి గారి చొరవ అభినందనీయమని అయితే తరచూ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదని ఒక ప్రకటనలో ఖండించారు ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు కాంతారావు జిల్లా ప్రధాన కార్యదర్శి కోట వెంకట్ ఖమ్మం డివిజన్ అధ్యక్షుడు వెంకట్ జిల్లా నాయకులు శ్యామ్సన్, సలీం పాషా, రవి, వెంకన్న, సుధాకర్, వెంగళరావు, గుండా వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు సన్మానించిన మంత్రి కొండా సురేఖ



వరంగల్ తూర్పు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ 24 డివిజన్స్ లో గల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాళ్ళకు పార్టీ కి నిస్వార్ధమైన సేవలు అందించినందుకు గాను ఈరోజు గౌరవతెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ -ధర్మదాయ శాఖల మంత్రివర్యులు కొండా సురేఖ-మురళీధర్ రావు, రాష్ట్ర నాయకులు గోపాల నవీన్ రాజ్ ఈ కార్యక్రమం లో శాలువాలు, మెమొంటో లతో ఘనంగా సన్మానం చేశారాని తెలిపారు, ఈరోజు కార్యక్రమం లో మంత్రి సురేఖ మాట్లాడుతూ ఈ రోజు విచ్చేసిన వరంగల్ తూర్పు నియోజకవర్గానికి సంబంధించిన కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాళ్ళకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారని, వారి సేవలు ఎనలేనివని కొనియాడారని వరంగల్ జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినేటర్ సోమ లక్ష్మి తెలిపారు, ఈ రోజు సన్మాన కార్యక్రమం మహతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని, అలాగే మంత్రి వర్యులకు ఈసందర్భంగా జ్ఞాపిక గా నేడు వారు పార్టీ కార్యక్రమల ఫోటో ఫ్రేమ్ ను కానుకగా అందించారని వారు తెలిపారు, ఈరోజు సమావేశంలో గిరిగిరి పుష్ప, విజయ, హరిత, రజిని, రజిత, శ్రీరాముల రజిత, రాజమణి, సునీత, బర్ల రజిత, పెరుమాండ్ల పద్మ, కవిత లతో పాటు తదితరులు పాల్గొన్నారని వారు తెలిపారు.

# గోగువారిగూడెంలో సన్న బియ్యం లబ్ధి దారుని ఇంట్లో సహపంక్తి భోజనం చేసిన కాంగ్రెస్ నాయకులు



నీలగిరివార్త / ఏప్రిల్ 12 నల్గొండ జిల్లా ప్రతినిధి :శంకర్
తెలంగాణ గవర్నమెంట్ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు మిర్యాలగూడ మండలం గోగువారి గూడెం లో సన్నబియ్యం లబ్ధిదారు దైద మురళీమోహన్ యశోద ఇంటిలో సహపంక్తి భోజనం చేసిన గ్రామ కాంగ్రెస్ నాయకులు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వడ్డే ఎల్లయ్య కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేసిన దామన్న



నీలగిరి వార్త, సూర్యాపేట:-
సూర్యాపేట పట్టణంలోని ఇందిరమ్మ కాలనిలో సూర్యాపేట బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు కీ||శే||వడ్డే ఎల్లయ్య కుటుంబ సభ్యులకు మాజీమంత్రి వర్యులు, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి , ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి , వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్ ల ఆర్థిక సహాయం ₹1,50,000/- రూపాయలను అందజేసిన పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యం.డి.అంజద్ అలి , మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరెని శ్రీనివాస్ ,బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు తంగేళ్ళ కరుణాకర్ రెడ్డి, డీసీసీ కార్యదర్శి నాగుల వాసు, జిల్లా కాంగ్రెస్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ యలగందుల సాయినేత, సేవాదల్ చీఫ్ ఆలేటి మాణిక్యం , యువజన కాంగ్రెస్ నాయకులు చెంచల నిఖిల్, ఎల్కారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కుంటిగోర్ల శ్రీనివాస్, గంగయ్య, మల్లయ్య, రమేష్, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ హనుమాన్ విజయోత్సవం



నీలగిరి వార్త హుజూర్ నగర్ రూరల్
మండల పరిధిలోని గోపాలపురం గ్రామంలో కొలువైన శ్రీ ఆంజనేయస్వామి వారి దేవాలయంలో శనివారం శ్రీ హనుమాన్ విజయోత్సవం సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించినారు శ్రీ ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేకంగా స్వామివారికి మాన్యుసూక్తం మంత్రం తో అభిషేకం, సింధూరంతో అలంకరించి నాగవల్లీ దళాలతో సహస్త్రనామార్చన, స్వామివారికి పులిహోర దద్దోజనం ప్రసాదాలను నైవేద్యంగా సమర్పించారు తదుపరి ఆరగింపు అనంతరం నీరాజన మంత్రపుష్పం మరియు భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు ఈ కార్యక్రమంలో భక్తులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

# దేశానికి ప్రాణంలౌకికతత్వం..



నీలగిరి వార్త హుజూర్ నగర్ రూరల్.
.కేంద్రం వక్ఫ్ చట్టాన్ని ఉపసంహరించుకోవాలి
దేశానికి ప్రాణం వంటిది లౌకిక తత్వమని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు యల్లావుల రాములు, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో హుజూర్ నగర్ ప్రధాన రహదారిపై రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మతతత్వ రాజకీయాలతో దేశ ప్రజలలో విభజన తెచ్చేందుకు ప్రయత్నిస్తుందని విమర్శించారు. రాజకీయాలకు మతం రంగు పూయకూడదని భారతదేశం పూర్వకాలం నుండి అనేక మతాల సమ్మేళనం గా అన్ని వర్గాల ప్రజల ప్రత్యేకతలను గౌరవించుకుంటూ కాపాడుకుంటూ వస్తుందన్నారు. మైనార్టీ వర్గాలకు ఇబ్బందులు కలిగించే బిజెపి ప్రభుత్వ చర్యలను చట్టాలను సిపిఐ ఖండిస్తుందన్నారు. అన్ని వర్గాలకు న్యాయం జరిగే చర్యలను మాత్రమే సిపిఐ సమర్థిస్తున్నట్లు తెలిపారు. ఆర్ఎస్ఎస్ విధానాలను కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని చూస్తే సిపిఐ పార్టీ లౌకిక తత్వ పార్టీలతో కలిసి ఉద్యమాలు చేపడుతుందన్నారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు జడ శ్రీనివాస్, జక్కుల రమేష్, యల్లావుల రమేష్, మామిడి నరసయ్య, జక్కుల శ్రీను, సత్యావతి, రవీందర్ రెడ్డి, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

# గుడిసె వాసులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని వినతి






ఇల్లందు నీలగిరి వార్త ప్రతినిధి ఏప్రిల్ 12:

సిఎస్పీ బస్తీ శివారు దేవులపల్లి యాకయ్య నగర్ గుడిసె వాసులకు సింగరేణి ద్వారా త్రాగు నీరు సరఫరా, సోలార్ లైట్లు ఏర్పాటు చేయాలని సింగరేణి జీఎం కార్యాలయం ముందు ధర్నా చేసి అనంతరం జీఎం కృష్ణయ్య కు వినతి పత్రాన్ని సమర్పించారు. అనంతరం అబ్దుల్ నబి, ఆలేటి కిరణ్ కుమార్ లు పాల్గొని మాట్లాడుతూ త్రాగునీటి సౌకర్యం కల్పించాలని, సోలార్ లైట్లు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి కృష్ణ మన్యం మోహన్ రావు, వజ్జ సురేష్, వీరభద్రం, వీరస్వామి, సంతష, కోటమ్మ, నీలారాణి హబీబున్నిసా జ్యోతి భవాని రసూల్ బీ విజయ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి



పరకాల నీలగిరి వార్త.

శనివారం గీసుగొండ మండలం కొమ్మాల శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి దర్శించుకుని, ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం ఆలయ పూజారులు సాంప్రదాయ పద్ధతులతో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. కొమ్మాల శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం సన్నిధిలో ప్రతి శనివారం నిర్వహించనున్న మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అన్నిశాఖల అధికారులు,సిబ్బంది, ప్రజాప్రతినిధుల సమన్వయంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా ప్రశాంత వాతావరణంలో జాతర జరుపుకున్నామని,కొమ్మాల జాతర అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.అనంతరం జాతర విజయవంతం చేసిన సందర్భంగా అధికారులు, ప్రజా ప్రతినిధులను ఎమ్మెల్యే అభినందనలు తెలిపి, శాలువాతో ఘనంగా సన్మానించారు.

# తెలంగాణ రాష్ట్రంలో ఉత్తమ ప్రెస్ క్లబ్ గా గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్





వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్ వీ రమణ చేతుల మీదుగా అవార్డు అందుకున్న క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వేముల నాగరాజు, బొల్లారం సదయ్య. తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఉత్తమ జర్నలిస్టులకు ఉగాది పురస్కారాల ప్రధానోత్సవం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగింది. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా పాల్గొన్న సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి నూతలపాటి వెంకటరమణ(ఎన్ వీ రమణ) చేతుల మీదుగా ఉత్తమ ప్రెస్ క్లబ్ అవార్డు అందుకోవటం జరిగింది.తెలంగాణ రాష్ట్రం నుండి ఉత్తమ ప్రెస్ క్లబ్ గా ఎన్నికైన ఏకైక క్లబ్ "గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్" ఎంపిక కావటం గౌరవ సభ్యులకు దక్కిన గౌరవమని ఈ సందర్భంగా ఉత్తమ ప్రెస్ క్లబ్ అవార్డు అందుకున్న క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు, కార్యదర్శి బొల్లారం సదయ్యలు అన్నారు. ఈ అవార్డు క్రమశిక్షణ కలిగిన కార్యవర్గం నిర్వహిస్తున్న అత్యుత్తమ క్లబ్ నిర్వహణకు దక్కిన గౌరవమని చెప్పారు. అవార్డు తమ బాధ్యతను మరింత పెంచిందని మీడియా అకాడమీ ఛైర్మెన్ శ్రీ కే శ్రీనివాసరెడ్డి , యూనియన్ నేతల సూచనలు, సీనియర్ పాత్రికేయుల సూచనలతో ముందుకు వెళ్తున్నామని ప్రకటించారు. అవార్డుకు ఎంపిక చేసి, జస్టిస్ ఎన్ వీ రమణ చేతుల మీదుగా అందించిన తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం బాధ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు.

# సనాతన ధర్మాన్ని రక్షించుకోవలసిన బాధ్యత మనందరిపై ఉంది

**శ్రీ చాముండేశ్వరి మహర్షి**

**వీర హనుమాన్ విజయయాత్ర బైక్ ర్యాలీ ప్రారంభించిన చాముండేశ్వరి మహర్షి.**

**సుమారు 300 బైక్ లతో విజయ యాత్ర ర్యాలీ.**





వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

సనాతన ధర్మాన్ని రక్షించుకోవలసిన బాధ్యత మనందరి పై ఉందని శ్రీ చాముండేశ్వరి మహర్షి పేర్కొన్నారు. హనుమాన్ జయంతి సందర్భంగా విశ్వహిందూ పరిషత్ భజరంగ్ దళ్ వరంగల్ మహానగర్ ఆధ్వర్యంలో శనివారం నగరంలోని రంగశాయిపేట మహంకాళి దేవాలయం వీర హనుమాన్ విజయ యాత్ర బైక్ ర్యాలీని శ్రీ చాముండేశ్వరి మహర్షి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. దీనికంటే ముందు మహంకాళి అమ్మవారికి, వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించి అందరి చేత హనుమాన్ చాలీసాను పారాయణం చేయించారు. ఈ సందర్భంగా శ్రీ చాముండేశ్వరి మహర్షి మాట్లాడుతూ సనాతన ధర్మాన్ని రక్షించుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. హిందూ ధర్మానికి ఏ ఆపద వచ్చిన అందరూ కలిసికట్టుగా పోరాడాలని పిలుపునిచ్చారు. అనంతరం జెండా ఊపి వీర హనుమాన్ విజయ యాత్ర బైక్ ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ రంగశాయిపేట నుండి ప్రారంభమై ఉర్సు, కరీమాబాద్, అండర్ బ్రిడ్జ్, మేదరి వాడ, వరంగల్ చౌరస్తా, పోస్ట్ ఆఫీస్, వెంకట్రామ జంక్షన్, పోచమ్మ మైదాన్ మీదుగా హనుమకొండ చౌరస్తా పద్మాక్షి దేవాలయం వద్ద ముగుస్తుంది. వరంగల్ ఏసిపి నందిరాం నాయక్ ఆధ్వర్యంలో సిఐలు, ఎస్ఐలు, సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ వరంగల్ మహానగర్ అధ్యక్షుడు కేసిరెడ్డి జయపాల్ రెడ్డి, కార్యదర్శి వెలగందుల రాజు, ఉదయ్ కుమార్, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు గంటా రవి కమార్, మాజీ ఎమ్మెల్యే ధర్మారావు, రాష్ట్ర నాయకులు డాక్టర్ వన్నాల వెంకటరమణ, కుసుమ సతీష్, మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్, జిల్లా నాయకులు కర్నే రవీందర్, నాయకులు తాళ్ల పెల్లి అర్జున్, ఆరె కార్తీక్, బక్కి రంజిత్, బిజెపి నాయకులు, హిందూ బంధువులు, హనుమాన్ భక్తులు, అయ్యప్ప భక్తులు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనవిజయంగా శ్రీ హనుమాన్ విజయ శోభా యాత్ర

**ఆంజనేయ విజయ సంకల్పం ప్రతి హిందువులో ఇమిడి ఉండాలి**

**శ్రీశ్రీశ్రీ జగద్గురు.కాంతేంద్ర స్వామీజీ పిలుపు**



నర్సంపేట నీలగిరి వార్త.

శనివారం స్థానిక నర్సంపేట గ్రామం మండలం పరిధి విశ్వాహి%శీ%దు పరిషత్ భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ఈ రోజు శనివారం సాయంత్రం 3:30 శ్రీ అయ్యప్ప దేవాలయం లో హనుమాన్ చాలీసా పూజా కార్యక్రమం తో ప్రారంభమై నర్సంపేట ప్రధాన రహదారి మెయిన్ చౌరస్తా మీదుగా అంబేత్కర్ సెంటర్, జయలక్ష్మి సెంటర్ పాకాల రోడ్డు %వాదీ×% నుండి మన సర్వపురం హనుమాన్ దేవాలయం వద్ద హారతి తో శోభయాత్ర జనసంద్ర ముతో మహిళల కొలతాలు ఆటా పాట కాషాయ కపిరాజు జెండాతో హనుమాన్ భక్తులు సంగ్ ప్రచారక్ సంచాలకులు భక్త జనుల మధ్య ట్రాఫిక్ అంతరాయముతో ప్రశాంతంగా ముగుసింది, ఇట్టి విజయ శోభా యాత్ర కు ముఖ్య అతిధిగా నందికొండ జగద్గురు కాలహస్తచార్య సంస్థానం శ్రీ గాయత్రి పీఠం శ్రీశ్రీశ్రీ డా. కాంతేంద్ర స్వామీజీ స్వయంగా మంగళా శాషనములు అందించి హిందూ ధర్మము కాపాడాల్సిన బాధ్యత మన హిందువులందరిపై ఉండాలని శ్రీ వీర హనుమాన్ శ్రీరామ కార్యాన్ని భక్తితో సులభంగా జయముతో వచ్చిన ఈ రోజే శ్రీఆంజనేయ విజయం శోభా యాత్ర అని వేల సంఖ్యలో మీరందరు ఈ రోజు పాల్గొన్న మీకు వచ్చే వికృత ఆకృత్యము లను ఎలాంటి సమస్య ఐనా ఛేజించాలని మి అందరికి విజయం సిద్దించాలని అందరికి శ్రీ ఆంజనేయ స్వామి కృప కటాక్షం ఉంటుందని చెప్పారు కార్యక్రమం లో ప్రముఖ్ శ్రీ మోతె. సమ్మిరెడ్డి, జగదీశ్, మల్యాల. రవి, గడ్డం. ఆంజనేయులు రంగనాథ స్వామి స్వరూప సరిత ఇంకా సేవ బాధ్యులు విశ్వాహి%శీ%దు భజర%శీ%గ్ దళ్ సభ్యులు పెద్దలు ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో విజయ శోభా యాత్రలో పాల్గొని కార్యక్రమం సుసంపన్నం చేశారు.

# మద్యం సేవించి వాహనం నడపడం నేరం చట్టపరమైన చర్యలు తప్పవు

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**




వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

మద్యం సేవించి వాహనం నడపడం నేరమని, వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని వరంగల్ పోలీస్ కమిషనర్ హెచ్చరించారు. వాహనదారులు మద్యం సేవించి వాహనం నడపడం ద్వారా పత్యక్షంగాని, పరోక్షంగాని రోడ్డు ప్రమాదాలకు ప్రధానకారకులు కావడంతో కొన్ని సందర్భల్లో సదరు మద్యం సేవించి వాహనదారుడు సైతం రోడ్డు ప్రమాదాలకు గురై మృత్యువాత పడుతున్నారు. తద్వారా ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. ఇది దృష్టిలో వుంచుకోని వరంగల్ పోలీస్ కమిషనరేట్ మద్యం సేవించి వాహనదారుల వలన కలిగే రోడ్డు ప్రమాదాల నివారణకై వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతోంది. ఇందులో భాగం వరంగల్ ట్రైసిటి పరిధిలో ట్రాఫిక్ మరియు లా అండ్ ఆర్డర్ పోలీసులు నిరంతరం డ్రంక్ అండ్ డ్రైవ్ తనీఖీలు చేపట్టడం జరుగుతుందని. అలాగే గ్రామీణా ప్రాంతాల్లోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనీఖీలు నిర్వహించ బడుతున్నాయి. ప్రధానం వరంగల్ ట్రై పరిధిలో ట్రాఫిక్ పోలీసులు చేపట్టే తనీఖీల్లో పట్టుబడిన వాహనదారులకు ముందుగా కమిషనరేట్ కార్యాలయములోని ట్రాఫిక్ ట్రైనింగ్ సెంటర్ వాహనదారుల కుటుంబ సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించిన అనంతరం కోర్టులో న్యాయమూర్తి ఎదుట పర్చడం ద్వారా వాహనదారులకు కోర్టులో జైలు శిక్ష లేదా జరిమానా విధించడం జరుగుతుందని. వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో గత నెల రోజుల్లో ముమ్మరంగా జరిపిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనీఖీల్లో మొత్తం 3029 కేసులు నమోదు కాగా, ఇందులో 53 మందికి వాహనదారులకు జైలు శిక్ష విధించగా, మరో 15మంది వాహనదారులకు సామాజిక సేవ చేయాలంటూ కోర్టు తీర్పు నివ్వగా, 15లక్షల 72వేల ఆరువందల రూపాయలు వాహనదారులు ఫైన్ రూపంలో కోర్టులో జరిమానాలు చెల్లించారని పోలీస్ కమిషనర్ వెల్లడిరచారు.

మీ కుటుంబాన్ని దృష్టిలో వుంచుకోని వాహనదారులు మద్యం సేవించి వాహనం నడపవద్దని, మీరు చేసే తప్పిదాలతో ఇతరులు కూడా ప్రాణాలు కోల్పోయినవారు కొందరైతే మరి కొందరు ఆంగవైకల్యంగా జీవితాలను కొనసాగిస్తూన్నారని. ఇకన్నైన వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపవద్దని. వాహనదారులు మీ గమ్యానికి సురక్షితంగా చేరుకోవడమే వరంగల్ కమిషనరేట్ పోలీసుల ప్రధాన లక్ష్యమని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు.

# బాల్యవివాహాల నిర్మూలనకు చర్యలు చేపట్టండి

**అంగన్వాడి కేంద్రాలు దేశంలోనే నంబర్ వన్ గా ఉండేందుకు కృషి చేయాలి.**

**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క.**



హనుమకొండ నీలగిరి వార్త.

హనుమకొండ బాల్య వివాహాల నిర్మూలనకు జిల్లా సంక్షేమ శాఖ అధికారులు, సిడిపివోలు పటిష్టమైన చర్యలు చేపట్టాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో రాష్ట్ర మహిళా, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, రాష్ట్ర మహిళా, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ కమిషనర్ కాంతి వెస్లీ లతో కలిసి ఉమ్మడి వరంగల్ జిల్లాలోని జిల్లా సంక్షేమ అధికారులు, సీడీపీవోలు, ఇతర అధికారులతో మహిళా, శిశు సంక్షేమ కార్యక్రమాల అమలు తీరు, తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి,మహిళా,శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ ములుగు జిల్లాలో మారుమూల గ్రామమైన రాయినిగూడెంలో పోషన్ పక్వాడ కార్యక్రమాన్ని అనితా రామచంద్రన్, కాంతి వెస్లీ లతో కలిసి ప్రారంభించిన్నట్లు పేర్కొన్నారు . బాలమృతాన్ని పిల్లలు ఇష్టంగా తినడం లేదనే విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు. చిన్నారులు ఇష్టంగా తినే ఆహారంపై దృష్టి పెట్టాలన్నారు. చిన్నారులు ఇష్టంగా తినే ఆహారంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. రాష్ట్రంలో ఉన్నటువంటి సిడిపిఓలు, అంగన్వాడి కార్యకర్తలు, కాయాలతో సమావేశాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు . అంగన్వాడి కేంద్రాల ద్వారా పిల్లల్లో ఎదుగుదల ఉండేలా చూసుకోవాలని, చిన్నారుల సంఖ్యను పెంచేలా చర్యలు చేపట్టాలన్నారు అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని మళ్లీ వచ్చే ఏడాది కూడా నిర్వహిస్తామని అన్నారు. కొత్తగూడలోని అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించగా ఆ కేంద్రాన్ని అద్భుతంగా తీర్చిదిద్దారని పేర్కొన్నారు. అంగన్వాడి కేంద్రాలలో అనేక సదుపాయాలను కల్పిస్తున్నామని, అంగన్వాడీ కేంద్రాల గురించి ప్రజలకు అంగన్వాడీ కార్యకర్తలు అవగాహన కల్పించాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాలలో ఏమీ ఉండవనే భావనతో చిన్నారులను ప్రైవేటు పాఠశాలలకు పంపిస్తున్నారని అన్నారు. బాల్య వివాహాలు లేని రాష్ట్రంగా కృషి చేయాలి. పిల్లల్లో వైకల్య సమస్యలు ఉన్నట్లయితే వారిని గుర్తించాలన్నారు. పిల్లల్లో వైకల్య సమస్యలు ఉన్నాయా లేదా తెలుసుకునేందుకు క్లినికలుగా వైద్యుల ద్వారా గుర్తించే విధంగా తోడ్పాటు అందించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో తాగునీరు, టాయిలెట్స్, తదితర అన్ని సౌకర్యాలు ఉండేలా చూసుకోవాలన్నారు. సౌకర్యాలు లేని చోట్లా ఆరు నెలల్లో పూర్తి చేయాలన్నారు. 2025-26సంవత్సరానికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించి కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో ఏవైనా ఇబ్బందులు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల గురించి సీడీపీవోలు, జిల్లా సంక్షేమ అధికారులు సమీక్ష చేసి సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలన్నారు.

ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్కను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో రాష్ట్ర దివ్యాంగుల సంక్షేమ శాఖ డైరెక్టర్ శైలజ, వరంగల్ ఉమ్మడి జిల్లా సంక్షేమ అధికారులు, సిడిపివోలు పాల్గొన్నారు.

# పలు డివిజన్‌లలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి కొండా సురేఖ

**19, 24 డివిజన్ లలో సి సి రోడ్ లు, డ్రైన్ లకు శంకుస్థాపనలు.**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ (తూర్పు) నియోజక వర్గ బల్దియా పరిధి 19వ డివిజన్ భగత్ సింగ్ నగర్ లో బల్దియా ఆధ్వర్యంలో రూ.33 లక్షల స్పెషల్ డెవలప్మెంట్ నిధులతో చేపట్టనున్న సి సి రోడ్డు, పైపులైన్, డ్రైన్ నిర్మాణం తో పాటు 24 వ డివిజన్ లోని షేర్ పుర పాఠక్ మేహోల్లా లో రూ.20 స్పెషల్ డెవలప్మెంట్ నిధులతో చేపట్టనున్న సి సి రోడ్డు,డ్రైన్స్ నిర్మాణానికి శనివారం రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ మంత్రి కొండ సురేఖ శంకుస్థాపన లు చేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి జిల్లా కలెక్టర్ డా.సత్య శారద, బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే లతో పాటు కార్పొరేటర్లు ఓని స్వర్ణలత భాస్కర్, రమా తేజస్వి శిరీష్ , చింతాకుల అనిల్ కుమార్, స్థానిక నాయకులు మబ్బు ప్రవీణ్, మీసాల ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ హైవే భూ సేకరణ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

జిల్లాలో జాతీయ రహదారి 163జి భూ సేకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు.శనివారం జిల్లా కలెక్టరేట్ లో జిల్లాలోని సంగె%శీ%, పర్వతగిరి, గీసుగొండ, నెక్కొండ మండలాల్లోని గ్రామాల్లో 38.20 కిలో మీటర్ల మేర గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే కోసం చేపట్టిన భూ సేకరణ ప్రక్రియ పురోగతిపై ఆదనవు సంధ్యారాణి, డి ఆర్ ఓ విజయలక్ష్మి ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎం హెచ్ ఏ ఐ. దివ్య, ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణిలతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో పర్యవేక్షకులు శ్రీకాంత్ జాతీయ రహదారుల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆంజనేయ స్వామి వారికి చూత ఫలాలతో ప్రత్యేక అలంకరణ



హనుమాన్ విజయోత్సవం ను పురస్కరించుకొని ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయం లోని ఉపాలయంలో వేంచేసియున్న శ్రీ సంకట విమోచన ఆంజనేయ స్వామి వారికి విశేష వస్త్రాలంకరణ, చూత ఫలాలు (మామిడి ఫలాలు) పుష్ప అలంకరణ, వడమల సేవ తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన ఆలయ అర్చకులు తులసి వేంకట రమణ చార్యులు. ఈ సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు.